జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 27 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 262 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:22 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నేనూ కాలుష్య బాధితుడినే

**ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన**

న్యూఢిల్లీ,నవంబర్ 26: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. తానూ బాధితుడినేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు

మిగతా1 2లో..

## నేటితో ముగియనున్న జేఈఈ మెయిన్ తొలి విడత రిజిస్ట్రేషన్లు

న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జేఈఈ (మెయిన్%-%2026 తొలి విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు నేటితో ముగియనున్నాయి.

మిగతా 2లో..

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజాజ్యోతి): దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్.

మిగతా 12 లో..

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరలో కార్యరూపం

హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్

హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి): చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే

మిగతా 12 లో..



సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధిలో కీలక మైలురాయిగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెంచ్ సంస్థకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్‌ను ఎంచుకున్న సాఫ్రాన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సాఫ్రాన్ సంస్థ ఏర్పాటు హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని, ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతోందన్నారు. ఏవియేషన్‌కు చెందిన ఎన్నో సంస్థలు ఇప్పటికే హైదరాబాద్‌లో నెలకొన్నాయని, ఏవియేషన్, ఎరోస్పేస్‌కు చెందిన ఉన్నత నిపుణులు కూడా హైదరాబాద్ ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ మధ్య వైమానిక, రక్షణ రంగ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రధానిని సీఎం కోరారు.

# సాఫ్రాన్ సంస్థకు ప్రభుత్వం పూర్తి సహకారం

### డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాన్ని ప్రోత్సహిస్తుంది

- ఎరోస్పేస్, ఏవియేషన్ హబ్‌గా హైదరాబాద్
- యువతను తీర్చిదిద్దడానికి నైపుణ్యశిక్షణా కేంద్రాలు
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్ ఏర్పాటు
- వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి మోడీ
- అభినందనలు తెలియచేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్26(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్రెంచ్ దిగ్గజ సంస్థ సాఫ్రాన్ వాణిజ్య విమానాలకు శక్తినిచ్చే లీప్ ఇంజిన్ల నిర్వహణ, మరమ్మత్తు, ఓవర్‌హాల్ సౌకర్యాన్ని కల్పించనుంది. ఏవియేషన్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో పేరెన్నిక గన్న సఫ్రాన్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్‌కు చెందిన రఫేల్ ఫైటర్ జెట్‌లో వినియోగించే ఎం88 ఇంజిన్ల కోసం మరో ప్రత్యేక మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని త్వరలో ఏర్పాటు చేయనుంది. ఇవాళ్టి నుంచి భారతదేశ విమానయాన రంగం కొత్త ఊపును సంతరించుకుంటుందన్న ప్రధాని సాఫ్రాన్ ఏర్పాటు చేసిన ఎమ్ఆర్ఓ కేంద్రం వల్ల భారతదేశాన్ని గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ హబ్‌గా

మిగతా 2 లో..



## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

హాజరైన మంత్రులు, ప్రముఖులు

హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను

మిగతా 12 లో..

## నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

- ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం
- ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచన
- తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు

హైదరాబాద్,నవంబర్26(ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చించారు. అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్ డైరెక్టర్

మిగతా 12 లో..

# పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు

ఎన్టీపీసీ చౌక విద్యుత్ ఎందుకు తిరస్కరించారు

ప్రతి నిర్ణయంలో కమీషన్.. ఇదే రేవంత్ పాలన

'రామ్-రెమో' లెక్క రోజుకో కొత్త కథ

**రేవంత్‌పై మరోసారి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్,నవంబర్26(ప్రజాజ్యోతి): హరీష్ రావు మళ్ళీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికే ల్యాండ్ స్కాం బయట పెట్టిన తమ పార్టీ, ఇప్పుడు రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న పవర్ స్కాంను వెలుగులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. అక్షరాల రూ.50 వేల కోట్ల భారీ మోసం జరుగుతోందని, దీనిలో 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారని హరీష్ రావు ఆరోపించారు.రాష్ట్రంలో విధాన నిర్ణయాల కోసం నిర్వహించాల్సిన కేబినెట్ సమావేశాలు, ఇప్పుడు పంపకాల కోసం మాత్రమే జరిగుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశాలు వరుసగా భూ స్కాం, పవర్ స్కాం కోసం జరిగాయని ఆయన విమర్శించారు. తమ పార్టీ ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల ల్యాండ్ స్కాం ను బయట పెట్టినా, ప్రభుత్వం దానిపై ఒక్క సమాధానం కూడా చెప్పలేదని హరీష్ రావు మండిపడ్డారు. రామగుండం, పాల్వంచ, మక్తల్ పవర్ ప్లాంట్లలో రూ.50 వేల కోట్ల భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "రేవంత్ ప్రభుత్వం

మిగతా 2 లో..

# అవినీతి అనకొండ సీఎం రేవంత్

- మున్సిపాలిటీల విలీనం దారుణం
- మండిపడ్డ మాజీ మంత్రి కేటీఆర్



వరంగల్,నవంబర్26 (ప్రజాజ్యోతి ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని

మిగతా 12 లో..

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

**ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!**

**విచారణలో కీలక విషయాలు వెల్లడి**

హైదరాబాద్, నవంబర్25(ప్రజాజ్యోతి): తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి

మిగతా 12 లో..

## మొరాయించిన గూగుల్ మీట్..

**దేశవ్యాప్తంగా నిలిచిపోయిన సేవలు**

న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజాజ్యోతి): ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లాగిన్ సమస్యలతో పాటు,

మిగతా 12 లో..

# జనాభా లెక్కలకు భిన్నంగా రిజర్వేషన్లు

- బీసీలున్న చోట ఎస్సీ, ఎస్టీలకు కేటాయింపులా?
- బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదు
- రాష్ట్ర వ్యాప్తంగా 17 శాతానికి మించడంలేదు
- పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను సవాలు చేస్తూ పిల్

హైదరాబాద్,నవంబర్ 26(ప్రజాజ్యోతి ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో జీఓకు విరుద్ధంగా రిజర్వేషన్లు కేటాయిస్తున్నారంటూ హైకోర్టులో పలు పిటీషన్లు దాఖలయ్యాయి. వేర్వేరుగా దాఖలైన 9 పిటీషన్లపై జస్టిస్ టి.మాధవి దేవి విచారణ చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు 17 శాతానికి మించడంలేదని సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచ్ ఆగమయ్య పిటీషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలుండగా 117 సర్పంచులను మాత్రమే బీసీలకు

మిగతా 12 లో..

## నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

- విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు
- ఇలాగైతే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది
- తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్26(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి

మిగతా 12 లో..

# సంపాదకీయం

## రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు !

గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉ ందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్దంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్దం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం పక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్దం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల పక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుండటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు.తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారానికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా గ్రామాల్లో హడావిడి కొనసాగుతోంది. ఓటర్లకు మాత్రం ఇది ముమ్మాటికీ పండగే.

## ఎన్నికల కుట్ర కేసులో దోషిగా జైర్ బోల్సోనారో

### బ్రెజిల్ మాజీ అధ్యక్షుడికి 27 ఏళ్ల జైలు శిక్ష

న్యూఢిల్లీ,నవంబర్26(ప్రజాజ్యోతి): బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు 27 ఏళ్ల జైలు శిక్ష ఖరారైంది. 2022 ఎన్నికల్లో ఓటమి తర్వాత అధికారాన్ని నిలుపుకోవడానికి కుట్ర పన్నారన్న కేసులో ఆయన దాఖలు చేసిన అప్పీల్‌ను దేశ అత్యున్నత న్యాయస్థానం మంగళవారం తిరస్కరించింది. శిక్షను వెంటనే అమలు చేయాలని ఆదేశించడంతో ఆయన జైలు జీవితం గడపడం అనివార్యమైంది. గత శనివారం గృహ నిర్బంధంలో ఉన్న బోల్సోనారో, తన కాలికి ఉన్న యాంకిల్ మానిటర్‌తో ట్యాంపరింగ్ చేశారన్న ఆరోపణలతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. తాను వాడే మందుల వల్ల భ్రాంతులు, భయాందోళనలు కలుగుతున్నాయని, ఆ పరికరం ద్వారా తనపై గూఢచర్యం చేస్తారేమోనన్న అనుమానంతో అలా చేశానని ఆయన అధికారులకు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఆయన ఆరోగ్య కారణాలతో గృహ నిర్బంధాన్ని కోరుతూ చేసిన విజ్ఞప్తిని కూడా కోర్టు తోసిపుచ్చింది. సెప్టెంబర్‌లో వెలువడిన తీర్పులో బోల్సోనారోతో పాటు ఆయన ఏడుగురు మిత్రులను సుప్రీంకోర్టు దోషులుగా నిర్ధారించింది.



# సాఫ్రాన్ సంస్థకు ప్రభుత్వం పూర్తి సహకారం

మొదటిపేజీ తరువాయి..

తీర్చిదిద్దడంలో తోడ్పడుతుందని పేర్కొన్నారు. భారత్ విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున మెయింటనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ రంగం-ఎమ్ఆర్ఓ అవసరం కూడా పెరుగుతోంది. మన దేశం 85 శాతం ఎమ్ఆర్ఓ పని దేశం వెలుపలే జరుగుతోంది. దీని వల్ల ఖర్చు పెరుగుతోంది. ఎక్కువ సమయం పడుతోంది. విమానం చాలా రోజులు నేలపైనే ఉంటోంది. భారత్ వంటి విశాలమైన ఏవియేషన్ రంగానికి ఈ పరిస్థితి సరికాదు. అందుకే భారత ప్రభుత్వం దేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. సాఫ్రాన్ సంస్థ అంతర్జాతీయ శిక్షణ, భారతీయ సంస్థలతో కలిసి దేశంలో తయారు చేసే శ్రామిక శక్తి రాబోవు సంవత్సరాల్లో ఎమ్ఆర్ఓ ఎకోసిస్టమ్‌కు కొత్త దిశను నిర్దేశిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో రాజూస్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు.భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



# పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు

మొదటిపేజీ తరువాయి..

చేసే ప్రతి పనిలో ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమిషన్” అని వ్యాఖ్యానిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలలో ప్రజల ప్రయోజనం కంటే స్వప్రయోజనాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అరాచకం రాజ్యమేలుతుందని కేసీఆర్ గతంలో చెప్పిన విషయం ఇప్పుడు నిజమవుతోందని హరీష్ వ్యాఖ్యానించారు. వాటాల విషయంలో తలెత్తిన అంతర్గత తగాదాల వల్ల మంత్రులే రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే వెంటనే డర్టీ పాలిటిక్స్‌కు తెర తీస్తున్నారని ఆరోపించారు.ఎన్టీపీసీ తక్కువ ధరకే విద్యుత్ అందించేందుకు సిద్ధంగా లేఖ రాసినా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్టీపీసీ ప్రతిపాదనను ఎందుకు తిరస్కరించారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామరచర్లలో పవర్ ప్లాంట్ నిర్మాణంపై గతంలో తీవ్రంగా విమర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. “కమీషన్ కోసమే కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారా?” అని హరీష్ వ్యంగ్యంగా ప్రశ్నించారు.
పథకాల అమలుకు డబ్బుల్లేవని ప్రభుత్వం చెప్పుకుంటూనే, వేల కోట్లతో 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్లను డబుల్ కాస్ట్‌తో నిర్మించడం అంటే కమీషన్ల కోసం చేస్తున్న ప్రాజెక్టులేనని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రతి రోజు తన మాటలను మార్చుకుంటారని, ‘రామ్-రెమో’ లెక్క రోజుకో కొత్త కథ చెబుతున్నారని హరీష్ వ్యాఖ్యానించారు. ‘యాదాద్రి పవర్ ప్లాంట్‌కు ఒక్క మెగా వాట్‌కు రూ.8 కోట్లు అయింది. యాదాద్రి పవర్ ప్లాంట్ ఒక్క మెగా ప్లాంట్ పొల్యూషన్ కంట్రోల్ కోసం మరో రూ.కోటి అదనంగా అవుతుంది. కేటీఆర్ చెప్పినట్లు రేవంత్ రెడ్డిలో రెండు రకాలు ఉంటాయి. ఒక్కటి రాము, ఇంకొక్కోడు రెమో ఉంటాడు, ఒక్కసారి తప్పు అంటాడు ఇంకొక్కసారి ఒప్పు అంటాడు. కమీషన్‌లు కక్కుర్తికి కోసం కడుతున్నారు’ అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ‘యూనిట్ రూ.5 కి దొరుకుతుందని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అంటు రూ.10 పెట్టి రామగుండంలో ఎందుకు ఉత్పత్తి చేయాలనుకుంటున్నావు? ఇది దోపిడీ కాదా మరి?’ అని రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. 2 వేల మెగావాట్స్ మూడు పెట్టాలి అంటే రూ.50 వేల కోట్లు కావాలి. ఇప్పుడు వీటికి అప్పు ఎక్కడ నుంచి తెస్తావు? ఎన్‌టీపీసీ తక్కువకు కరెంటు ఇస్తామని ప్రభుత్వానికి లేఖ రాసిన ఎందుకు స్పందిస్తలేవు?’ అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. ఎందుకు వద్దంటున్నావు చెప్పాలని నిలదీశారు. రాష్ట్ర ప్రజలకు నువ్వు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. థర్మల్ పవర్ స్టేషన్ వద్దన్నా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిన్న మంత్రివర్గంలో మూడు ప్రాజెక్టులకు ఎందుకు ఆమోదం తెలిపావు? వెంకట్‌రెడ్డి నోరు ఎందుకు మూసుకున్నావు? కమీషన్‌ల కోసమా? వాటర్ పాలసీ, ఇరిగేషన్ పాలసీ, పవర్ పాలసీ ని అసెంబ్లీలో గతంలో ప్రవేశ పెట్టారు. పవర్ పాలసీలో థర్మల్ స్టేషన్‌లో ఉత్పత్తిని తగ్గిస్తామని చెప్పారు’ అని రేవంత్ రెడ్డి తీరును మాజీ మంత్రి హరీశ్ రావు తప్పుబట్టారు.
‘వరుసగా రేవంత్ రెడ్డి ఒక్క కుంభకోణం తరవాత మరో కుంభకోణం చేస్తున్నారు. ఇది కుంభకోణాల ప్రభుత్వం. హైదరాబాద్‌లో ప్రవేశ పెడుతున్న భూగర్భ కరెంటు, కేబుల్ కుంభకోణాన్ని కూడా బయటపెడుతాం’ అని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు.
కుంభకోణాలతో కాంగ్రెస్ బరితెగించారని.. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాని డిమాండ్ చేశారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీ న్యాయ పోరాటం చేస్తుందని ప్రకటించారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కాకపోతే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేనూ కాలుష్య బాధితుడినే

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్ కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. నగరంలో వాహనాల రాకపోకలను తగ్గించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 50శాతం మందికి ‘వర్క్ ఫ్రం హోం’ నిబంధనను అన్ని సంస్థలూ పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.

## నేటితో ముగియనున్న జేఈఈ మెయిన్ తొలి విడత రిజిస్ట్రేషన్లు

మొదటిపేజీ తరువాయి..

నవంబర్ 27 రాత్రి 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అదేరోజు రాత్రి 11:50 గంటల్లోగా ఆన్‌లైన్ ఫీజు చెల్లింపులకు అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే డిసెంబర్ 1 నుంచి 2వ తేదీ రాత్రి 11.50 వరకు సవరించుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. జేఈఈ మెయిన్ సెషన్ 1 దరఖాస్తు సమయంలో తప్పుగా నమోదుచేసిన వివరాల సవరణకు గడువు ముగిసిన తర్వాత ఎట్టిపరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వరు. ఒక్కసారి మాత్రమే వివరాలు సవరించుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తులో అభ్యర్థి మొబైల్ నంబర్, ఈ-మెయిల్, అడ్రస్, ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు, అభ్యర్థి ఫొటోను మార్చడానికి అవకాశం ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. అభ్యర్థి పేరు, తండ్రి పేరు,తల్లి పేర్లలో ఏదో ఒకటి మాత్రమే సవరించేందుకు అవకాశం ఇస్తారు. పదో తరగతి, 12వ తరగతి సంబంధిత వివరాలు, పాన్ కార్డు నంబర్, పరీక్ష రాయాలనుకొనే నగరం, మాధ్యమాన్ని మార్చుకొనేందుకు ఛాన్స్ ఉంటుంది. అలాగే అభ్యర్థి పుట్టిన తేదీ, జెండర్, కేటగిరీ, సబ్ కేటగిరీ, సంతకం మార్చుకోవచ్చు. ఆధార్ కాకుండా ఇతర గుర్తింపుతో నమోదు చేసుకున్న అభ్యర్థులకు మాత్రమే తమ గుర్తింపు వివరాలను మార్చడానికి అనుమతి ఉంటుంది. ఆధార్ వివరాలు సవరించుకోవడానికి మాత్రం అవకాశం ఉండదు. ఈ విషయాలను అభ్యర్థులు దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా సవరించుకోవల్సి ఉంటుంది.జేఈఈ మెయిన్ మొదటి విడుత పరీక్ష రోజుకు రెండు సెషన్లలో జనవరి 21 నుంచి 30 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఆయా తేదీల్లో ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. ఇందులో వచ్చిన స్కోర్ ఆధారంగా ఎన్ఐటీ, ఐఐటీ, జీఎఫ్‌టీఐ వంటి ప్రతిష్టాత్మక ఇంజినిరింగ్, ఆర్కిటెక్చర్, ప్లానింగ్ ఇన్‌స్టిట్యూట్లలో ప్రవేశాలు కల్పిస్తారు. జేఈఈ మెయిన్ పరీక్షలను మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తుంది. తెలుగు, ఇంగ్లిష్ సహా హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, ఉర్దూ భాషల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. మొదటి సెషన్‌లో పరీక్షలు రాసిన విద్యార్థులు రెండో సెషన్ పరీక్షలు కూడా రాయవచ్చు. రెండింటిలో బెస్ట్ ర్యాంకును అంతిమంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఇక జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్‌లో జరగనున్నాయి. పరీక్షకు వారం ముందు అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## నిర్మల్‌లో ఘనంగా రాజ్యాంగ దివస్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ పట్టణంలోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ రోజు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దివస్ వేడుకల్ని ఘనంగా జరపడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు నీ రాబోవు పంచాయతీ ఎన్నికల్లో బీరు బిర్యానీకి అమ్ముకోకుండా ఉండాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ త్యాగం వల్లనే భారత రాజ్యాంగం రూపుదల్చిందని అన్నారు అంతకు ముందు అందరూ రాజ్యాంగ పీఠిక నీ చదివి ప్రతిజ్ఞ చేయడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షులు ఈ పురుషోత్తం, ఆకుల రమేష్, ఏ రాజేశ్వర్, డి లక్మన్,టియుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్, నూతన ప్రసాద్, అడ్డగ బోసు, మధస్తు భూమేష్, సతీష్, అశోక్, వినోద్, శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల వేడి

**మన బలగం బలంమెంత ఆశావాహుల ఆరా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ఎన్నికల కమీషన్ పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం ఒక్క సారిగా మారింది. గత సంవత్సరకాలంగా వేచి చూస్తున్న ఆశావాహులు పంచాయితీ రాజకీయ పావులను వేగంగా కదుపుతున్నారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభం అవుతుండడంతో అభ్యర్థులు తమ ఎత్తుగడల వేగాన్ని పెంచారు. ఎవరిని ఎలా బుజ్జగించి తమకు అనుకూలంగా మలుచుకోవాలో ముమ్మరం చేస్తున్నారు. తమకు పోటీగా నిలిచే అభ్యర్థుల బలాలు బలహీనతలను అంచనా వేస్తున్నారు. ఫలితంగా తమ విజయానికి కావాల్సిన ప్రధాన అంశా లను సన్నిహితులతో చర్చిస్తున్నారు. తమ బలగం బలమెంత అనే కోణంలో అభ్యర్థులు జయాపజాయాలను బేరీజు వేస్తున్నారు. విజయానికి మార్గం సుగమం చేసుకోవడానికి



దారులను అన్వేషిస్తున్నారు. అన్ని కులాల ఒటర్లతో కలివిడిగా మాట్లాడుతూ నేను మీ వాన్నే అని స్పష్టం చేయడానికి రంగులను మారుస్తున్నారు. ఒటరు అంతరంగాన్ని పసికట్టడానికి గుట్టు చప్పుడు కాకుండా ప్రయత్నం చేస్తున్నారు. అనుకూలంగా వున్న ఒటర్ల సంఖ్యను ఖచ్చితంగా అంచనా వేస్తూ ప్రతికూలంగా వున్న వారిని ఎలా ప్రసన్నం చేసుకోవాలనే దానిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. కుల పెద్దలను, యువకులను, మహిళలను ఆకట్టుకునే అంశాల పరిశీలనలో నిమగ్న మయ్యారు.

**మూహుర్త బలమే అదనపు బలం :** నోటిఫికేషన్ వెలువడి నామినేషన్ల స్వీకరణ తేదిలను ప్రకటించడంతో ఆశావాహులు మూహుర్త బలంపై దృష్టి సారిస్తున్నారు. పంచాగం ప్రకారం తమకు అనుకూలంగా వుండే సమయానికోసం వేద పండితులను సంప్రదిస్తున్నారు. ముహుర్త బలం తమకు అదనపు బలం కానుందని విశ్వసిస్తున్నారు.

## టిఎంఎఫ్ ప్రధాన కార్యదర్శికి సన్మానం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ గణిత ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందుల శ్రీనివాసాచార్యను ఫోరం సభ్యులు మన్మథ్ కాంప్లెక్స్‌లో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గణిత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫోరం విలువల పెంపుకు కృషి చేస్తానని చారి అన్నారు. గణిత ఫోరం ద్వార నిర్వహించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా,రాష్ట్ర స్థాయిలో నిర్వహించే గణిత టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వర్మ, నాయకులు సతీష్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలమే పౌరహక్కులు

**– ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే పునాది – రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలి**
**– కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26, (ప్రజాజ్యోతి) :** భారత రాజ్యాంగ ఫలితంగానే పౌరహక్కులు సంక్రమించాయని వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టరు అభిలాష అభినవ్ ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులను కాపాడే మహత్తర పత్రంగా నిలిచిందన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగం మార్గదర్శకమని పేర్కొన్నారు. పౌరులందరూ రాజ్యాంగంలో ప్రతిపాదించిన మౌలిక హక్కులు, కర్తవ్యాలు తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఉద్యోగి రాజ్యాంగ విలువలను పాటిస్తూ పారదర్శకత, నిబద్ధతతో పనిచేస్తేనే మంచి పాలన సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా నిర్మించేందుకు ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ...




- పంచాయితీ పోరుకు సై అంటున్న యువత – కోడ్ షురూ జర జాగ్రత్త
- మోగిన ఎన్నికల నగారా, గ్రామాలలో మొదలైన ఎన్నికల సందడి

**మామడ నవంబర్ 26, (ప్రజాజ్యోతి) :** ఎలిగేటి వంశీ కృష్ణ నేత నియమావళి అమల్లోకి వచ్చినప్పుడు, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూసేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, మరియు అధికారంలో ఉన్న ప్రభుత్వం పాటించాల్సిన కొన్ని మార్గదర్శకాలు అమలులోకి వస్తాయి. ఎన్నికల షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన వెంటనే ఈ కోడ్ అమల్లోకి వస్తుంది మరియు ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు కొనసాగుతుంది.

**ప్రభుత్వ వనరుల వినియోగంపై పరిమితులు :** ఎన్నికల ప్రచారానికి ప్రభుత్వ వాహనాలు, యంత్రాలు, మరియు సిబ్బందిని ఉపయోగించడం ఖచ్చితంగా నిషేధించబడ్డాయి.

**ప్రభుత్వ భవనాలపై ప్రచారం :** ప్రభుత్వ భవనాలపై ప్రధాని, ముఖ్యమంత్రి లేదా ఇతర మంత్రుల ఫోటోలు, పోస్టర్లు, కటౌట్లువంటివి ఉంచకడదు.

**అభ్యర్థులు ప్రచార నియమాలు :** కులం, మతం, భాష, వర్గం ఆధారంగా ఓటర్లను ప్రభావితం చేసే సమావేశాలు, ఊరేగింపులు: ఎటువంటి సభలు లేదా ఊరేగింపులు నిర్వహించాలన్నా స్థానిక పోలీసుల నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల మధ్య లౌడ్స్పీకర్లను ఉపయోగించడానికి ప్రత్యేక అనుమతి అవసరం, సాధారణంగా బహిరంగ సభలు రాత్రి 10 గంటల తర్వాత అనుమతించబడవు. పోలింగ్ రోజు: పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం నిషేధం.

ఓటర్లకు లంచం ఇవ్వడం, బెదిరించడం లేదా రవాణా సౌకర్యాలు కల్పించడం వంటివి ఎన్నికల చట్టం ప్రకారం నేరాలు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి చట్టబద్ధమైన మద్దతు లేనప్పటికీ. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఈ నియమావళిని కఠినంగా అమలు చేస్తుంది మరియు ఉల్లంఘించిన వారిపై ఇతర చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటుంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక వ్యవస్థలు ఉంటాయి.

## మురికి కాలువల శుభ్రతకు కార్పొరేషన్ కార్మికులు కరువు!




**మంచిర్యాలరూరల్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయం ఆవరణ పూర్తిగా చెత్తకుప్పలతో మురికిగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో కుళ్ళిన దుర్వాసన కార్యాలయ భవనం మొత్తాన్ని చుట్టుముట్టి ఉద్యోగులతో పాటు పనుల కోసం వచ్చే ప్రజలను నానా తంటాలు పెట్టిస్తోంది.ముఖ్యంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అసహ్యామైన వాసనతో కార్యాలయంలో నిలబడటంకూడా కష్టసాధ్యమైందని ప్రజలు ఆగ్రహం చెందుతున్నారు.కార్యాలయం చుట్టుప్రక్కల ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు, తినుబండారాల కవర్లు, కుళ్ళిన చెత్త పేరుకుపోయి నేరుగా ఆరోగ్య సమస్యలకు దారితీసే పరిస్థితి ఏర్పడింది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కార్పొరేషన్ కమిషనర్,శానిటేషన్ సిబ్బంది ఈ సమస్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు వెల్లడిస్తున్నారు.ఆరోగ్య శాఖ చూడదా? కార్పొరేషన్ స్పందించదా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దుర్వాసన కారణంగా కొంతమంది వృద్ధులు, మహిళలు కార్యాలయంలో ఎక్కువసేపు నిలబడలేక బయటే కాగితాలపై సంతకాలు చేసి వెళ్లాల్సి వస్తోందని బాధపడుతున్నారు.వెంటనే ప్రత్యేక శుభ్రత బృందాన్ని ఏర్పాటు చేసి చెత్తను పూర్తిగా తొలగించాలని, రోజువారీ చెత్త సేకరణపై పర్యవేక్షణను కఠినంగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్య ధోరణి కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్నట్లు స్థానికులు అధికారులను హెచ్చరిస్తున్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసి పల్లెలు

- సహజ వనరుల దోపిడీతో గ్రామీణ పల్లెల పరిస్థితి ధనీయం
- ప్రభుత్వ అధికారుల మౌనంలో మాయాజాలం
- దోచుకున్నోడికి దోచుకున్నంత దాచుకున్నోనికి దాచినంత

**కొమరం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 26 ప్రజాజ్యోతి :** గ్రామీణ పల్లెల అభివృద్ధికి ప్రభుత్వాలు పల్లె అభివృద్ధి పథకాలు తెస్తూ గ్రామీణ పల్లెలను అభివృద్ధి పరిచేందుకు పలు రకాల పథకాలు తీసుకొచ్చిన అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసి పల్లెలు అనడంలో సందేహం లేదంటున్న గ్రామీణ పల్లె వాసులు జిల్లాలో ఎటు చూసినా ఖనిజ సంపద కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సహజ ఖనిజ సంపదలతో కూడుకొన్న సహజ వనరుల జిల్లా కొమరం భీం ఆసిఫాబాద్ ఇక్కడి సహజ సంపదను కార్పొరేట్ పెత్తందారుల బందీలో ఆగమై పోతున్న ఆదివాసి పల్లెలు ఇక్కడి పల్లెలకు ప్రభుత్వ పరిపాలన తెలవదాయే పల్లె వాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని అందిన కాడికి దోచుకోవడం దాచుకోవడం దోచుపెట్టడంతో జిల్లా సహజ సంపద దోపిడీకి గురవుతున్న జిల్లా ఉన్నతాధికారుల మౌనం వెనుక మరణం ఏమిటో తెలియక అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసి పల్లెలు అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు ప్రస్తుత ప్రభుత్వం ఆగమేఘాలపైన పల్లెల్లో పంచాయితీ ఎన్నికల నగారా మోగడంతో




పెత్తం దారులు పల్లెల్లో పగటి వేషగాలు లాగా పర్యటనలతో హడావుడి చేస్తూ పల్లె వాసులను గజిబిజి చేసి వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు స్థానిక పదవులను కట్ట పెడుతూ బానిసలుగా చేసుకునే ప్రయత్నంలో ముమ్మరంగా పెత్తందారులు పల్లెదారి పట్టిన పెత్తందారి వ్యవస్థ అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు పంచాయతీ ఎన్నికల్లో పారదర్శకత చూపకపోతే మళ్లోసారి దోపిడీకి గుడి కావలసిన పరిస్థితి స్థానిక ఎన్నికల అధికారులు పారదర్శకతతో బాధ్యతతో ఎలాంటి ధన దాహం పల్లెల్లో జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్న ప్రజలు పంచాయితీ ఎన్నికల్లో పారదర్శకంగా నీతి నిజాయితీగా ఎన్నికలు జరిగితే ఇప్పుడు ఉన్నటువంటి పార్టీల మనగడే మాయమవుతుంది ప్రస్తుత పార్టీలు తమ పార్టీ పండు రూపంలో పల్లె ప్రజలను అంగట్లో ఆట బొమ్మల ఓటును వేలం వేసే ప్రమాదంలోంచి పల్లె ప్రజలు జాగ్రత్తగా తెలివిగా ముందస్తుగా ఆలోచనలను పసిగడుతూ పల్లె పరిస్థితుల పైన ఆయా ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ పల్లె పరిస్థితుల పైన చర్చిస్తూ సమస్యలను పరిష్కరించుకునే ధోరణిలో ప్రజలు సంఘటితంగా వివిధ పార్టీలకు కొమ్ము కాయకుండా మన పల్లె అభివృద్ధిపైనే ఆలోచిస్తూ పల్లె పంచాయితీ ఎన్నికలు జరిగేలా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా గ్రామీణ పల్లె ప్రజలు.

## తుమ్మల గూడాలో శిధిలా వస్థలో ఉన్న బ్రిడ్జి (వంతెన)

**మరమ్మత్తులు లేదా కొత్తగా కల్వర్టు మంజూరు చేయాలని గ్రామయువకుడు దేవాజీ..**



**చింతల మానేపల్లి, నవంబర్ 26, (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా తుమ్మలగూడ గ్రామంలో గత ముప్పై సంవత్సరలక్రితం నిర్మాణం చేపట్టిన,బ్రిడ్జి శిలిలా వ స్థలో ఉందని గ్రామస్తులందరు ప్రయాణం చేస్తుఉంటారని,ఎప్పుడు ఎం ప్రమాదం జరుగుతుందో నని, భయందోళనలో ప్రయాణం నిత్యం పొలాలకు, గ్రామాలకు బైక్ లతో, ఎడ్ల బండ్లతో ప్రయాణం చేస్తున్నామని, వర్షాకాలంలో భారీ వర్షలకూ నిండుగా నీరు ప్రవహిస్తుందని, బ్రిడ్జి పూర్తిగా పగుళ్ళు తెలి ఉందని, ప్రమాదం జరిగే సూచనవుందని, ప్రమాదాలు జరుగముందే మరమ్మత్తులు లేదా కొత్తగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామయువకుడు దేవాజి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నాయకులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పినపట్టించు కోవడం లేదని అగ్రహించారు, గ్రామస్తులకు ప్రమాదం నుండి రాక్షంచాలని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాకు బ్రిడ్జి (వంతెన )మరమ్మత్తు లేదా కొత్తగా నిర్మాణం కల్వర్టు మంజూరు చేయాలని వేడుకుంటున్నాము.


# మళ్ళీ పొడిగిస్తారా! పొడిగిస్తే పరిస్థితి ఏంటి

**ఆసిఫాబాద్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మూడు నెలల పాటు పొడిగిస్తూ ఉండటంతో వర్కింగ్ జర్నలిస్టులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ పాత్రికేయులు వాపోతున్నారు.ఆ కార్డు లేనిదే జిల్లాలో డీపీఆర్ఓ గ్రూప్‌లలో యాడ్ చేయడం లేదు ఇతర మరేమీ సమాచారం అందివడం లేదు అక్రిడేషన్ కార్డు ఉంటేనే డీపీఆర్ఓ సమాచారం ఇస్తారని చెబుతున్నారు. మరి వర్కింగ్ జర్నలిస్టులకు ఆ కార్డులు ఇచ్చు డెప్పుడే డీపీఆర్ఓ సమాచారం అందించడం ఎప్పుడో అనేది వర్కింగ్ జర్నలిస్టులు అయోమయంలో పడిపోతున్నారు. ఎం చెయ్యాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. కొన్నికొన్ని సందర్భాలలో ఈ కార్డులేని వారిని పోలీసులు, ఇతర అధికారులు అస్సలు జర్నలిస్టులే కాదని మోహం ముందే చెప్పడంతో తీవ్ర మనోవేదనకు లోనై అవమానాన్ని భరించాల్సి వస్తుందని వర్కింగ్ పాత్రికేయులు ఆరోపిస్తున్నారు. అవమానం, మనోవేదనకు లోనై ఏదైనా జరగ రానిది జరిగితే బాధ్యులు సంబంధించిన అధికారులదేనని వర్కింగ్ పాత్రికేయులు చెప్పకనే చెబుతున్నారు. పొడిగింపు ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని మరో మూడు నెలలుగా ఇలా పొడిగిస్తున్నారని వర్కింగ్ జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయలేదు. గత నెలలుగా అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని ప్రతి మూడు నెలలకు ఒకసారి పొడిగిస్తూనే ఉండటంలో నిజాయితీగా జర్నలిజంలో బతుకుతున్న వారికి ఎదురుదెబ్బ తగులుతుందని వర్కింగ్ పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రిడేషన్ కార్డుల గడువు పొడిగిస్తూ కావడం గమనరం.మళ్ళీ పొడగిస్తారా లేదా అనేది తెలియాల్సి ఉందని వర్కింగ్ జర్నలిస్టులు భావిస్తున్నారు. నిరంతరం సామాన్యుల కష్టనష్టాలను తెలుసుకునే పాత్రికేయులను చూడకుండా వాంకిడి మండల పోలీసులు అడ్డుఅదుపు లేకుండా పాత్రికేయుల ద్విచక్రవాహనలపై చలాన్లు పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. మండలంలో పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. దుకాణాల ముందర ఆగివున్న ద్విచక్ర వాహనాలకు సైతం చలాన్లు పడి ఉంటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నో పార్కింగ్ లాంటివి సూచికలు పెట్టిన సరిపోతుందని భావిస్తున్నారు. ఇలా చలాన్లు పడటంతో అసలే ఈ ఏడాది ఆర్థిక నష్టాల్లో పంటలు నష్టపోయి ఉన్నామని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగ మండలంలోని వాహనదారులకు లైసెన్స్ ఉన్నప్పటికీ లేదని చలాన్లు కొట్టడం పై గమనార్హం. అదే తెలిసిన వాళ్ళు పక్కపొంటి ముగ్గురేసి పోయిన ఆపరని అదే అమాయకులు ఉంటే అధిఇది లేదు అంటూ అడుగుతారని ఆరోపించారు. చట్టం అందరికి సమానంగా ఉంటుందా...లేదా కొందరికెనా అనేది తెలియాల్సి ఉంది.




## అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ఆత్మనిర్భర్ భారత్ దిశగా భారత్ దేశం

**– రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**మంచిర్యాల, 26, నవంబర్ (ప్రజాజ్యోతి) :** అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే ఆత్మనిర్భర్ భారత్ దిశగా భారత్ దేశం ఎదుగుతున్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. దేశ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, మిగతా దేశాల రాజ్యాంగాల కంటే భారత దేశ రాజ్యాంగం చాలా గొప్పదని, భారతదేశ రాజ్యాంగానికి మహోన్నతమైన ప్రాముఖ్యత ఉందని, కుల మతాలకు అతీతంగా పేద ,బడుగు బలహీన వర్గాలు అన్నిటికి సమాన హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో అగ్రగామి దేశంగా ఎదగడమే లక్ష్యంగా ఉండాలన్నారు. దేశ ప్రజలు రాజ్యాంగానికి ఉన్న ప్రాముఖ్యతను విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో దేశాన్ని 2047 సంవత్సరానికల్లా ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలిచేలా ఆత్మనిర్భర్ భారత్ కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్, పట్టి వెంకట కృష్ణ, ఎనగందుల కృష్ణ మూర్తి, పానుగంటి మధు, వైద్య శ్రీధర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, మిట్టపల్లి జయరామ రావు, బెల్లంకొండ మురళి, కుర్రె చక్రవర్తి, బింగి సత్యనారాయణ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ అధిపతుల కోసమే కార్మిక చట్టాల మార్పు






**మంచిర్యాల, 26, నవంబర్ (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం పరిశ్రమ అధిపతుల కోసమే కార్మిక చట్టాల మార్పు తీసుకువచ్చిందని నాలుగు లేబర్ కోడ్‌ల అమలును మానుకోవాలని, 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని మంచిర్యాల జిల్లా కార్మిక,రైతు సంఘాల నాయకులూ డిమాండ్ చేశారు. కోడ్ ల మార్పుకు నిరసనగా బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఐబి సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంహర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల దాసు, ఎఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌లు మాట్లాడుతూ, దేశంలో పరిశ్రమ ఆధిపతుల కోసం చట్ట సవరణలు మాత్రమే 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలన్నారు. ఈ 4 లేబర్ కోడ్ అమలు చేయడం అంటే కార్మిక హక్కుల్ని కార్పొరేట్ పరిశ్రమ అధిపతులకు అప్పజెప్పడమే బానిసలు గా కార్మిక వర్గాన్ని చేయడం అని అన్నారు . బిజెపి ప్రభుత్వానికి కార్మిక క్షేమం కంటే వ్యాపారుల క్షేమమే ముఖ్యం ఈ చర్య ద్వారా తెలిసిపోయిందని విమర్శించారు. ఈ సందర్భంగా నాయకులకు పోలీసులకు స్వల్ప తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసుతో పాటు నాయకులు కలిందర్ అలీ ఖాన్,మిట్టపల్లి పౌలు, సాంబయ్యలు, ఎఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. లాల్ కుమార్, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.బ్రహ్మానందం, జిల్లా నాయకులు మల్లన్న, సురేందర్, రాజేశం, పిఓడబ్లు రాష్ట్ర కార్యదర్శి మంగ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జ్యోతి, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, సీఐటీయూ జిల్లాకార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సాంబారి వెంకట స్వామి, చల్లూరి దేవదాస్ కాసిపేట రాజేశం మౌలాలి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, సీఐటీయూ సభ్యులు సంజీవ్, సురేష్, విశ్వనాథ్, మోహన్, రోహిత్, సుమన్, కమల్, లక్ష్మినారాయణ, రాజమౌళి, ప్రసాద్, సతీష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**జన్నారం, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రధాన రహదారి వెంట విద్యార్థుల తో కలిసి ర్యాలీ నిర్వహించి,మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, వంటి విశిష్ట లక్షణాలను పొందుపరుస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గమ్మ లక్ష్మీనారాయణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర, జిల్లా నాయకులు సోహైల్ షా, అజ్మత్ ఖాన్,మండల అధ్యక్షుడు దాసరి గణేష్, రఘు, దిలీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం మార్గం - పజాసేవే ధ్యేయం: ఎస్పీ దరావత్ జానకి

**- పోలీసు బలగాల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన - కర్తవ్యనిర్వహణలో న్యాయం, నిబద్ధతకు ప్రాధాన్యం**

మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు మరియు స్వేచ్ఛలు ఇచ్చినట్లే, దేశ నిర్మాణంలో బాధ్యతలను కూడా



నిర్దేశించిందని తెలిపారు. పోలీసు శాఖ ప్రజల హక్కుల పరిరక్షణలో అగ్రస్థానంలో ఉండాలని, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సేవలు అందించాల్సిన బాధ్యత పోలీసులదేనని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన విలువలను ప్రతి పోలీసు సిబ్బంది ఆచరణలో పెట్టినప్పుడే ప్రజల్లో నమ్మకం మరింత బలోపేతం అవుతుందని చెప్పారు.

ప్రజలకు అందించే సేవల్లో క్రమశిక్షణ, సమానత్వం, నైతికత, బాధ్యత, నిజాయితీ వంటి ప్రమాణాలు అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో రాజ్యాంగ ఆత్మను గుర్తుంచుకొని న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏ ఆర్ సురేష్ కుమార్, డిసిఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజు, ఆర్ ఐ లు కృష్ణయ్య, నగేష్, ఆర్ ఎస్ ఐ లు మరియు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తి విస్తరణలో గద్వాల పోలీసుల కీలక అడుగు

గద్వాల నవంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): నవంబర్ 26,రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న,రాజ్యాంగ సభ ద్వారా అంగీకరించబడింది.ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న



అమలులోకి వచ్చింది.రాజ్యాంగ దినోత్సవం ద్వారా ప్రజలకు రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు,బాధ్యతలు,కర్తవ్యాలపై అవగాహన కల్పించడం లక్ష్యం.భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.శంకర్ పోలీసు సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ అదనపు ఎస్పీ లతో పాటు,ఆర్ఐలు వెంకటేష్,ఆరిఫ్,సి.సి.ఎస్,సి.ఐ.రవి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,ఎస్సై రామకృష్ణ,ఐటి సెల్ ఎస్సై సుకూర్,డి.పి.ఓ.సిబ్బంది మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దీక్షను స్వీకరించిన అయ్యప్ప భక్తులు



జగిత్యాల టౌన్, నవంబర్ 25,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్లో జరిగిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కిక్ బాక్సింగ్ లోని వివిధ విభాగాలలో పోటీపడి ఉత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మేడేళ్ళు బ్రాంజ్ మెడల్స్ సాధించారు.ఈ పోటిల్లో గోల్డ్ మెడల్ సాధించిన మహేష్, అక్షయ, సదన్య ఆలాగే సిల్వర్ మెడల్ సాధించిన ముదస్సిర్ అహ్మద్, ముభాషరా బ్రాంజ్ మెడల్ సాధించిన నవీష్ణ, వర్షిత్, శ్రీనాథ్, ఆరుష్, మనోజ్ లను గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్ మరియు కోచ్ సంతోష్ , ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అలాగే జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి సెలెక్ట్ అయిన విద్యార్థులను కూడా ఈ సందర్భంగా అభినందించారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**తొలి విడతలో 151 సర్పంచులు, 1326 వార్డు మెంబర్ల స్థానాలకు ఎన్నికలు**

**మోడల్ ప్రవర్తనా నియమావళి అమలుపై కఠిన చర్యలు సూచన**

**నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రత్యేక దృష్టి**

నాగర్ కర్నూల్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ , అదనపు కలెక్టర్ దేవ సహాయం డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు,ఇతర ఎన్నికల నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదటి విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మొదటి విడతలో జరిగే ఎన్నికల నిర్వహణ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్లును ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ నెల 27వ తేదీ నుండి తొలి విడుదల జరిగే ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సజావుగా సాగేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లకు ఎస్పీలకు పలు సూచనలు సలహాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లోపాల్గొన్నా



నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో 460 జీపీలు, 4,102 వార్డు వున్నాయని. డిసెంబర్ 11వ తేదీన నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడతలో కల్వకుర్తి, ఊర్కోండ, వెల్దండ, వంగూరు, తాడూరు, తెలకపల్లి 6 మండలాల్లోని 151 గ్రామపంచాయతీలు, 1326 వార్డులు, డిసెంబర్ 14వ తేదీన నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతలో బిజినపల్లి, నాగర్ కర్నూల్, తిమ్మాజిపేట, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేరు, పెద్ద కొత్తపల్లి 7 మండలాల్లోని 151 గ్రామపంచాయతీలు, 1412 వార్డులు, అదేవిధంగా డిసెంబర్ 17వ తేదీన నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడతలో అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల, పదరా, ఉప్పునుంతల, చారకొండ 7 మండలాల్లోని 158 గ్రామపంచాయతీలు, 1364 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను అందించి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.

జిల్లాలో మొదటి విడతలో 151 సర్పంచుల స్థానాలకు, 1326 వార్డు మెంబర్ల, స్థానాలకు జరిగే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణలో బాధ్యతలు నిర్వహించే రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగిందని, ప్రతి మండల కేంద్రంలో నిర్వహించే ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియను తాను అధికారులు సందర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నేడు ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని అంశాలపై అవగాహన




కల్పించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు.

జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు ఎస్ ఎస్ టి, వి ఎస్ టి టీముల తోపాటు వీడియో చిత్రీకరణ ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తొలి విడత ఎన్నికలకు 46 క్లస్టర్లలో రేపు గురువారం నామినేషన్ల ప్రక్రియ స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు.

గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల జాబితా వివరాలతో పాటు, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వెబ్ సైట్లు లో అప్లోడ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలకు పూర్తి.. సహకారాలు అందించాలి

**స్థానిక ఎన్నికల కోడ్ నియమావళిని రాజకీయ పార్టీలు పాటించాలి**

**రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం**

**ఎన్నికల ప్రవర్తన నియమావళి, షెడ్యూల్ పై వివరణ**

**నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి..కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లు ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని 20 మండలాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు ఖచ్చితంగా ఎన్నికల నిబంధనలు పాటించాలని ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు. అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ. చ తప్పకుండ పాటించాలని సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచి, వార్డు



సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది,5 వేలు అంతకంటే ఎక్కువ జనాభా ఉండే గ్రామాల్లో సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థి రూ.2.5 లక్షలు, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థికి రూ.50 వేలు వ్యయ పరిమితిగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించిందని, 10 వేల కంటే తక్కువ జనాభా ఉండే గ్రామాల్లో సర్పంచి అభ్యర్థి రూ.1.5 లక్షలు, వార్డు సభ్యుల అభ్యర్థికి రూ.30 వేలు పరిమితిగా నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అందుకు లోబడి ఎన్నికల ఖర్చునువినియోగించుకోవాలని కలెక్టరి సందర్భంగా పొలిటికల్ పార్టీల ప్రతినిధులకు సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారంవ్యయపరిమితిని ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హబీబ్, బోనాసి రామచందర్, వెంకటయ్య,బాలకృష్ణ ,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా నిలిచిన



భారత రాజ్యాంగం దేశ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులు మాత్రమే కాదు, విధులను కూడా గౌరవించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్యన్ని బలపరచడం, సాంఘిక సమానత్వం అందరికీ చేరేలా ఉండేందుకు ప్రతిఒక్కరూ రాజ్యాంగ విలువలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, జడ్పి సిఇఓ వెంకట రెడ్డి, డిపిఓ నిఖిల, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**- డ్రగ్స్ నిర్మూలనపై కట్టుదిట్టమైన పర్యవేక్షణకు ఆదేశాలు**

మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల



అధికారులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్లో నిర్వహించిన నార్కోటిక్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన తర్వాత బయటపడటం చాలా కష్టమైన ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, విద్యాసంస్థలు దీనిపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో యాంటీ-డ్రగ్ కమిటీలు చురుకుగా పని చేయాలని చెప్పారు. విద్యార్థులు డ్రగ్స్ లేదా మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారా అనే దానిపై ఉపాధ్యాయులు, యాజమాన్యాలు నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే పోలీసు శాఖకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామ స్థాయిలో కూడా నిఘా వ్యవస్థ బలపడాల్సి ఉందని, ముఖ్యంగా స్మోకింగ్, డ్రింకింగ్ అలవాటు పడిన యువతను కౌన్సెలింగ్ చేయాలని, అవసరమైతే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో అవగాహన సదస్సులను విద్యాసంస్థల్లో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఎస్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఆర్డీఓ నవీన్, డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ, ఎక్సైజ్ అధికారి నరసింహారెడ్డి, వ్యవసాయ అధికారి వెంకటేష్, మహిళా శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం, ఇంటర్మీడియట్ అధికారిణి కౌసర్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# "పాఠశాలల్లో నాణ్యతా విద్య లక్ష్యం ౹ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ"

మహబూబ్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతి



గదులను పరిశీలించిన కలెక్టర్, 5వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, హాజరు మరియు నేర్చుకునే విధానంపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరు కావాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా నేర్చుకుని పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కలెక్టర్ సూచించారు. అక్షయపాత్ర ద్వారా అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కూడా పరిశీలించిన కలెక్టర్, స్కూల్ లో విద్యార్థుల సంఖ్య 144 ఉన్నట్లు ఉపాధ్యాయులు తెలిపినట్లు వివరించారు. బోధన ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్కూల్‌లోని సమస్యలపై తెలుసుకున్న కలెక్టర్, సంపూర్ణం కాకుండా నిలిచిపోయిన టాయిలెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సూరి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)నవంబర్ 26:అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని 4వ వార్డులో హరిజన మధు 30 సం" అనారోగ్యంతో బాధపడుతూ బుదవారం రోజున ఆకస్మికంగా మరణించడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ కరుణ భర్త సూరి వారి ఇంటికి వెళ్ళి భౌతిక కాయాన్నికి పులా మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.దహన ఖర్చుల నిమిత్తం మృతుని తండ్రి బిసన్న కు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సూరి వెంట మైనార్టీ సెల్ నాయకులు మక్బుల్, యోహాను,కాటరాముడు, అయ్యన్న,మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



- ప్రజా ప్రభుత్వంలో ప్రజల కష్టాలు పట్టించుకోరా..?
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో అధికారుల నిర్లక్ష్యం..?
- పలుమార్లు వార్త పత్రికలో ప్రచురించిన పట్టించుకోరా..?
- 25 గొర్రెలు మృతి, 2.5 లక్షల నష్టం వాటిల్లింది బాధితుడు.

# జిలుగుల గ్రామంలో గొర్రెలపై వీధి కుక్కల దాడి గొర్రెల యజమానికి భారీ నష్టం..?

**ఎల్కతుర్తి నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామానికి చెందిన ముష్కే కుమారస్వామి తండ్రి ముష్కే ఓదెలు (50) సంవత్సరాలకు చెందిన గొర్ల మందపై బుధవారం తెల్లవారు జామున వీధి కుక్కలు గుంపులుగా దాడి చేయడంతో మొత్తం 25 గొర్రెలు చనిపోయాయి.



ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది వీధి కుక్కలు మందలోకి చొరబడి గొర్రెల గొంతులను కొరికి వేయడంతో వాటి ప్రాణాలు కోల్పోయినట్లు ఓదెలు ఈ ఘటనతో దాదాపు రూ? 2 లక్షల 50 వేల ఆర్థిక నష్టం వాటిలిందని ఓదెలు బోరున విలపించాడు. గ్రామంలో వీధి కుక్కల సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్థానిక ప్రజలు మీడియా పలుమార్లు ఘటనలను వెలుగులోకి తెచ్చినప్పటికీ అధికారులు కనీస స్పందన చూపలేదని గ్రామస్తులు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో అధికారుల నిర్లక్ష్యానికి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కష్టాలు పట్టించుకోరు మేము అనేకసార్లు చెప్పినా చర్యలు తీసుకోకపోవడం వలన మా జీవనాధారం నాశమైంది అని బాధితుడు ఆవేదనతో పేర్కొన్నాడు. గ్రామంలో వీధి కుక్కలు పలువురిని కరచి ఆసుపత్రి పాలయ్యే సంఘటనలు కూడా తరచూ జరుగుతున్నాయని అందువల్ల వీధి కుక్కలను నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మా జీవనోపాధి పూర్తిగా దెబ్బతింది ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి మా కుటుంబానికి అండగా నిలవాలని ముష్కే ఓదెలు కుటుంబం వేడుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నుంచే కాంగ్రెస్‌కు చెక్

- తెలంగాణ సమాజాన్ని కదిలించిన రోజు నవంబర్ 29
- బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలె
- దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సమాజాన్ని కదిలించిన రోజే నవంబర్ 29 అని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల, దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ సమాజాన్ని కదిలించిన రోజు నవంబర్ 29 అన్నారు. ఆరోజు కేసీఆర్ ను ఖమ్మం జిల్లాకు తరలించిన రోజు నా మనసులో ఇంకా తిరుగుతూనే ఉందని, కేయూ దగ్గర విద్యార్థుల రాస్తారోకోలో నేను పాల్గొన్నానని, మమ్మల్ని వరంగల్ సెంట్రల్ జైలులో పెడితే 30 గంటల తర్వాత నన్ను విడుదల చేస్తే ఖమ్మం వెళ్ళానన్నారు. నాడు యుద్ధ భూమిని తలపించే విధంగా తెలంగాణ కదిలిందని, ఈతరం పిల్లలకు దీక్షా దివస్ గురించి తెలియదని అన్నారు. ఏ దీక్షతో తెలంగాణ మలుపు తిరిగిందో ఆ దీక్షను గుర్తు చేసుకోవాలని, కేసీఆర్‌కు అండగా నిలవాలని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి అర్థం అయిందని, కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారని, చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని అన్నారు. పరిపాలన చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని, ఉద్యమంలో ఎలా ముందు ఉన్నారో ఇప్పుడు కూడా న్యాయవాదులు ముందు ఉంటున్నారు. వాళ్లకు ధన్యవాదాలు చెప్పారు. కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును నిర్మించారని, ఆజామ్ జాహి మిల్లు మూతపడి బతుకుదెరువు కోసం వెళ్ళిన వాళ్ళు వరంగల్ కు రావాలని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును నిర్మించారని, కంపెనీలు వచ్చి ఇక్కడి యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పిస్తాం అని బీసీ ఓట్లను దండుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ విషయంలో ఐదు రకాలుగా మాట్లాడుతున్నారని, 42 శాతం రిజర్వేషన్ల కోసం 160 కోట్లు ఖర్చుపెట్టారని,బీహార్ లో రాహుల్ గాంధీ డబ్బా కొట్టారని,కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన 24 శాతాన్ని 17 శాతానికి తగ్గించారని చెప్పారు. బీసీలను మోసం చేసిన రేవంత్ సర్కార్ ను ఏం చేయాలో నిర్ణయించుకోవాలన్నారు. కుల గణన చేసి బీసీల సంఖ్య తగ్గించారని, రిజర్వేషన్లు తగ్గించారని, తడిగుడ్డతో గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలన్నారు. కేసీఆర్ పోరాట స్ఫూర్తితో దీక్షా దివస్ స్ఫూర్తిగా కదం తొక్కుతామని, కాకతీయ కళాతోరణాన్ని తెలంగాణ రాజచిహ్నంలో తొలగిస్తున్న వరంగల్ నుంచే కాంగ్రెస్ సర్కార్ కు పోరాటంతో కదం తొక్కుతామని అన్నారు.

# బిజెపి మద్దతుచ్చే అభ్యర్థులను సర్పంచులుగా ఏకగ్రీవం చేయండి

- ఆ గ్రామ పంచాయితీలకు 10 లక్షల నిధులు - కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీల అభివృద్ధి
- గత ప్రభుత్వం హయాంలో పట్టించుకోలే - సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి



**ఎల్కతుర్తి నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** బిజెపి మద్దతు ఉన్న అభ్యర్థులను సర్పంచులుగా ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామపంచాయతీలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చొరవతో రూ? పదిలక్షల నజరానా ఇస్తామని గంగాడి మోహన్ రెడ్డి ప్రకటించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి వీరమల్ల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గత బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రూ? ఐదు లక్షలు ఇస్తామని మహామీ ఇచ్చిందని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ కూడా ఇలాంటి హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆ రెండు పార్టీల మాటలు నమ్మవద్దని ప్రజలను కోరారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని పొరపాటున కాంగ్రెస్ లేదా బి ఆర్ఎస్ మద్దతు దారులు గెలిస్తే కొత్త నిధులు రావన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు పక్కదారి పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కరీం నగర్ పార్లమెంటు పరిధిలో ఎంపీ బండి సంజయ్ రూ?ఐదు కోట్ల నిధులతో ఆసుపత్రుల్లో అత్యాధునిక పరికరాలు ఇచ్చారని విద్యా ర్థుల ఎగ్జామ్ ఫీజులు తల్లిదండ్రులకు భారం కావద్దని ఆలోచనతో ఫీజులు చెల్లించారని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారని గుర్తు చేశారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా కోట్లాది రూపాయలు తీసుకొచ్చి విద్య వైద్య రంగాల్లో ఖర్చు చేశారని కేంద్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు తెచ్చి గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేసేందుకు బిజెపి తరఫున అభ్యర్థులను ఏకగ్రీవం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ కుడితాడి చిరంజీవి, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముష్కే వెంకటేష్ యాదవ్, ఆడెపు శ్రీ వర్ధన్, పల్లెపాటి మధుకర్, చిదురాల వెంకటేష్, ఎర్ర గొల్ల రాజు, సుకినే సుధాకర్, హింగే దేవరావు, మాజీ సర్పంచులు బూర్గుల రామారావు, కుడితాడి రాజు, సామల సురేష్ రెడ్డి, పోలు కోటేశ్వర్, రావుల సంపత్, రంజిత్ కుమార్, శ్రీకాంత్, నాంపల్లి అశోక్, అల్లి కుమార్, పోగుల ప్రశాంత్, ముద్రబోయిన అనిల్, మన్నుర్తి తిరుపతి, సాంబశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వల్బాపూర్ గ్రామంలో అగ్ని ప్రమాద బాధితుడికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్థిక సాయం

- మంత్రి బాధితుడికి తక్షణ సహాయంగా 25 వేలను ఇంద్రసేనారెడ్డి సంతాజి చేతుల మీదుగా అందజేత
- అండగా ఉంటాం, మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో హామీ



**ఎల్కతుర్తి నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో చిర్ర రాజయ్య గౌడ్ ఇల్లు మొత్తం దగ్ధమై పెద్ద నష్టం సంభవించింది. కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలం అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఏఎంసి మార్కెట్ చైర్మన్ సంతాజీ బుధవారం గ్రామాన్ని సందర్శించి రాజయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు బాధితుడికి తక్షణ సహాయంగా మంత్రి సూచనతో 25 వేల రూపాయలను అందజేశారు. తదుపరి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రాజయ్య గౌడ్ కు ఫోన్ చేసి మాట్లాడి మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాము అవసరమైన సహాయం అందిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఘు. శేకర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి గౌతమ్, రత్నాకర్ రావు, కృష్ణారావు, ఐలయ్య, చిత్తా రంజన్, బాబు రాకేష్, దీప్, చంద్రరావు, పెండ్యాల యాదగిరి, పెండ్యాల మహేందర్, స్వామి రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిషనర్‌ను కలిసిన పూర్ణాచారి



**పరకాల, నవంబర్ 26, (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ నూతన కమిషనర్ అంజయ్యను 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 9వ వార్డుతో పాటు పలు వార్డులలో ఉన్న ప్రజా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి సమ స్యలు వంటి స్థానిక సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలపై శ్రద్ధ చూపి పరిష్కార దిశగా కృషి చేస్తామని కమిషనర్ అంజయ్య హామీ ఇచ్చినట్లు పూర్ణాచారి తెలిపారు.

# అర్చకుల ఆశీర్వాదం తీసుకున్న సోదా రామకృష్ణ



**పరకాల, నవంబర్ 26, (ప్రజా జ్యోతి) :** కార్తీక మాస మహా రుద్ర యాగం అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ కుంకుమేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మల ఆశీర్వాదం తీసుకున్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు మార్కరుపతి గౌడ్, పావుశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి క్షేత్రంలో సుబ్రహ్మణ్యయాగం పూర్ణాహుతితో ముగింపు

శ్రీ వల్లీ-దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణోత్సవం





**హనుమకొండ నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరం లోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి క్షేత్ర పరిధిలో ఉన్న, భక్తులు పిలిస్తే పలికే దేవుడిగా భావించే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవాలయంలో నాలుగు రోజులుగా ఆచార సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన సుబ్రహ్మణ్యయాగం బుధవారం పూర్ణాహుతితో వైభవంగా ముగిసింది. వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ యాగం, శ్రీ వల్లీ-దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కళ్యాణోత్సవంతో సుసంపన్నమైంది. దాదాపు రెండు గంటల పాటు సాగిన కళ్యాణోత్సవ తంతు ఆద్యంతం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయేలా చేసింది. కళ్యాణోత్సవం అనంతరం సుమారు 1000 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ పాల్గొన్నారు. దేవాలయాన్ని సందర్శించిన భక్తుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలను దేవస్థానం ఈ.ఓ రామల సునీత పర్యవేక్షణలో సమగ్రంగా ఏర్పాటు చేసినట్లు శ్రీ భద్రకాళి దేవస్థానం కార్య నిర్వహణాధికారిసహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.

# కార్మిక ఉద్యోగ వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

- సీపీఐ ప్రజా సంఘాల డిమాండ్ ? - తహశీల్దార్ ద్వారా ప్రధాని మోదీకి వినతిపత్రం ?






**నల్లబెల్లి /నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక, ఉద్యోగ వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ప్రజా సంఘాల నాయకులు మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం సీనియర్ సహాయకులు ఎం.డి. సలీం కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా అగ్రవర్ణపు ఆధిపత్య కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. గతంలో కార్మికులు, ఉద్యోగులకు ఉన్న చారిత్రక హక్కులు, చట్టాలను ఈ కోడ్స్ రద్దు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమ్మె హక్కులను కాలరాసే నిబంధనలను రద్దు చేయాలి. ?పని గంటలను పెంచి, శ్రమ దోపిడీని పెంచే విధానాలను మానుకోవాలి.?భవన నిర్మాణ కార్మికులకున్న లేబర్ సంక్షేమ శాఖను రద్దు చేసి, కార్మిక సంక్షేమాన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం వంటి కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ?ఈ కార్యక్రమంలో సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి మండల, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక నాయకులు కడియాల క్రాంతి కుమార్, చీకటి ప్రకాష్, పరికి కోర్నేలు, బట్టు సాంబయ్య, మనుగొండ సూర్య పవన్, పప్పు రేణు కుమార్, కొత్తపల్లి అశోక్, కోల లింగయ్య, బొట్ల మొగిళి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కాంగ్రెస్‌ల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలవాలి - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి?




**నల్లబెల్లి/ నవంబర్ 26(ప్రజాజ్యోతి) :** నల్లబెల్లి మండలంలో బుధవారం బిజెపి. కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు నాయకులు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యదర్శి గుంపుల రాజు బీజేపీకి రాజీనామా చేసి, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీని వీడి అల్లే రజనీకాంత్, పోతరబోయిన మనోహర్ స్వామి, పెండ్యాల కార్తిక్, అబ్బనపురం జగదీష్, పెండ్యాల సుమన్, పవడాల కర్ణాకర్, పుట్టపాక బిక్షపతి, అల్లే ఐలయ్య తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.? ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.?ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అధికారంలో కూర్చున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అత్యధిక స్థానాలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు భాష బోయిన రాజు, మాజీ సర్పంచ్ పెండ్యాల శ్రీలత సుధాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులి రమేష్, పుట్టపాక రవి, భాష బోయిన రవి, పెండ్యాల సమ్మలు, గుంపుల శ్రీను, సంగి నరసయ్య, గంగరవీణ శ్రీధర్, గంగారబోయిన ప్రశాంత్, జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..





**రాయపర్తి నవంబర్ 26 ప్రజాజ్యోతి :** ప్రతి పౌరుడు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే ,సావిత్రిబాయి పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో 76 వ భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ,దళిత రత్న అయిత యాకయ్య ,గారే కృష్ణమూర్తి, దళిత రత్న అయిత మల్లేష్ లు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానిక పూలమాలవేసి నివాళులర్పించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు .భవిష్యత్ భారతాన్ని నిర్మించడంలో విద్యార్థుల పాత్ర కీలకంగా ఉంటుందని ఆ సమయంలో విద్యార్థులు చెడు మార్గాలను విస్మరించి సమాజ శ్రేయస్సు కు కృషి చేయాలని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండి భారత రాజ్యాంగం చూపిన మార్గాన్ని అనుసరిస్తూ స్ఫూర్తి దాయకంగా విద్యావేత్తలుగా ఎదగాలని ఆయన అన్నారు. స్వతంత్రం వచ్చే నాటికి భారతదేశ మనగడ పై విమర్శలు గుప్పించిన వారికి మన రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని రచించిన అమలు చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. మన శరీరంలో గుండె ఎంత ముఖ్యమో భారత రాజ్యాంగం కూడా అంతే ముఖ్యమైందని ఆయన పేర్కొన్నారు. వ్యాస రచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి 1,000 నగదు రాజ్యాంగ పుస్తకం,ద్వితీయ బహుమతి నగదు రాజ్యాంగ పుస్తకం,తృతీయ 500 నగదు రాజ్యాంగపుస్తకం , రాజ్యాంగ పుస్తకం , కన్సోలేషన్ బహుమతులు, లను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుంకరి రాజు, ఉపేందర్, అంబేద్కర్ వాదులు ఐత సారయ్య, అయిత బాబు, గిద్దే ఎల్లయ్య, గారే బిక్షపతి, ఉబ్బని సింహాద్రి, అయిత అనిల్, సోడపు శ్రీనివాస్, చెడుపాక నాగేష్, అయిత యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన గూబ యకయ్య కుటుంబ సభ్యులకు పరామర్శించిన పరిపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో బుధవారం ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన గూబ సమ్మయ్య కుటుంబన్ని పరామర్శించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..



**రాయపర్తి నవంబర్ 26 ప్రజాజ్యోతి :** ప్రతి పౌరుడు రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్, దళిత రత్న అయిత యాకయ్య ,గారే కృష్ణమూర్తి, దళిత రత్న అయిత మల్లేష్‌లు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానిక పూలమాలవేసి నివాళులర్పించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ భారతాన్ని నిర్మించడంలో విద్యార్థుల పాత్ర కీలకంగా ఉంటుందని ఆ సమయంలో విద్యార్థులు చెడు మార్గాలను విస్మరించి సమాజ శ్రేయస్సు కు కృషి చేయాలని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండి భారత రాజ్యాంగం చూపిన మార్గాన్ని అనుసరిస్తూ స్ఫూర్తి దాయకంగా విద్యావేత్తలుగా ఎదగాలని ఆయన అన్నారు. స్వతంత్రం వచ్చే నాటికి భారతదేశ మనగడ పై విమర్శలు గుప్పించిన వారికి మన రాజ్యాంగం యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని రచించిన అమలు చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. మన శరీరంలో గుండె ఎంత ముఖ్యమో భారత రాజ్యాంగం కూడా అంతే ముఖ్యమైందని ఆయన పేర్కొన్నారు. వ్యాస రచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతి 1,000 నగదు రాజ్యాంగ పుస్తకం, ద్వితీయ బహుమతి నగదు రాజ్యాంగ పుస్తకం,తృతీయ 500 నగదు రాజ్యాంగపుస్తకం , రాజ్యాంగ పుస్తకం, కన్సోలేషన్ బహుమతులు, లను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుంకరి రాజు, ఉపేందర్, అంబేద్కర్ వాదులు ఐత సారయ్య, అయిత బాబు, గిద్దే ఎల్లయ్య, గారే బిక్షపతి, ఉబ్బని సింహాద్రి, అయిత అనిల్, సోడపు శ్రీనివాస్, చెడుపాక నాగేష్, అయిత యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ - వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ల సందడి: గ్రామాల్లో ఎన్నికల వేడి

మునగాల, నవంబర్ 26 (ప్రజా జ్యోతి): గ్రామాల్లో మరోసారి ఎన్నికల వాతావరణం మొదలైంది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల కోసం అర్హులైన అభ్యర్థులు నామినేషన్ల దిశగా అడుగులు వేస్తుండగా పంచాయతీ కార్యాలయాలు రద్దీగా మారనున్నాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతోందని అధికారులు తెలుపుతున్నారు. అభ్యర్థులు, ప్రతిపాదకులతో కలిసి నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు పెద్ద క్యూలు, ర్యాలీలు సందడి కనిపించింది. 21 ఏళ్ళు నిండిన వారే పోటీకి అర్హులు అని అధికారులు స్పష్టం చేశారు. సంబంధిత గ్రామం లేదా వార్డు ఓటర్ల జాబితాలో అభ్యర్థి, ప్రతిపాదకుడు పేరు ఉండటం తప్పనిసరి. నామినేషన్ సమర్పించే ముందు ఇంటి పన్నులు చెల్లించినట్లు గ్రామ పంచాయతీ నుంచి నో డ్యూస్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచించారు. సాధారణ కేటగిరీ సర్పంచ్ అభ్యర్థులు ₹2000, వార్డు అభ్యర్థులు ₹500 డిపాజిట్ చెల్లించాలి. %ఎస్సీ, ఎస్టీ, బీసీ% రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు డిపాజిట్ వరుసగా ₹1000 మరియు ₹250 మాత్రమే. కుల ధృవీకరణ సర్టిఫికెట్ లేకపోతే నామినేషన్ ఫారంలో భాగం III డిప్యూటీ తహసీల్దార్ సంతకం తప్పనిసరి. నామినేషన్ ఫారంలో అభ్యర్థి, ప్రతిపాదకుడు, ఇద్దరు సాక్షుల సంతకాలు, స్వీయ ధృవీకరణలతో పాటు ఎన్నికల ఖర్చును చట్టబద్ధంగా నిర్వహిస్తానని రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఇచ్చే డిక్లరేషన్ కూడా మిగతా ప్రక్రియలో భాగమైంది. అభ్యర్థి గుర్తింపు కార్డు కోసం పాస్‌పోర్ట్ ఫోటో సమర్పించాలి. నిర్దేశించిన తేదీ, సమయానికి సెక్యూరిటీ కోసం రిటర్నింగ్ అధికారి ఎదుట హాజరు కావాలని అధికారుల సూచన. గ్రామాల్లో ఇప్పటికే కార్యక్రమాలు, ప్రచార వ్యూహాలు ముమ్మరమవుతున్నాయి. ప్రత్యర్థుల్ని ఎదుర్కొనేందుకు అభ్యర్థులు కులసంఘాలు, సంఘాల మద్దతు కోసం పరుగులు పెడుతున్నారు. పెద్దలు, ప్రభావశీలుల ఇళ్ల వద్ద సభలు, చర్చలు మొదలయ్యాయి. యువత, అభ్యర్థులు ప్రజల సమస్యలపై హామీలు ఇస్తుండగా, గ్రామస్తులు మాత్రం అభ్యర్థుల పనితీరే తమ ఓటు నిర్ణయిస్తుందని



మహిళలు కూడా ఈసారి ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనున్నట్లు కనిపిస్తోంది. ఎన్నికల ప్రక్రియ పర్వదినాల్లా గ్రామాలకు జోష్ నింపుతోంది. చెబుతున్నారు. నామినేషన్లతో మొదలైన ఈ ఎన్నికల ఉత్సాహం ఫలితాల రోజు వరకు కొనసాగుతుంది.

## గిడ్డంగులలో ధాన్యం నిల్వతో లాభాలు పొందవచ్చు

### జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా.ఏ.మరియాదాస్

గరిడేపల్లి, నవంబర్, 26 (ప్రజాజ్యోతి): రైతులు తమ పంటలను గిడ్డంగుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో నిల్వచేస్తే గణనీయమైన లాభాలు పొందవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా.ఏ.మరియాదాస్ పేర్కొన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో WDRA (వేర్ హౌస్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్) NWR (నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్) పై రైతులు, వ్యాపారులు మరియు పప్పు



మిల్ యజమాను లకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు. పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించారు. రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవ చ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం ధాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుం దని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. నిల్వ సమయంలో హెర్మటిక్ బ్యాగ్ ల ఉపయోగాల గురించి తెలియజేశారు. డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందన్నారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ (%ఈ-పోర్టల్%) లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం అమ్ముకోవచ్చు అన్నారు. అనంతరం రైతులను నేరేడుచర్లలోని స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగుల సంస్థకు తీసుకెళ్లి ధాన్య నిలువ గురించి ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఏ కిరణ్, పి.అక్షిత్ సాయి, ఎన్ సుగంధి మరియు వివిధ గ్రామాలకు చెందిన 50 రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి): మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం రోజు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాజ్యాంగ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి అధికారులు, సిబ్బంది సమూహంగా హాజరవడంతో కార్యాలయ



ప్రాంగణం స్వాతంత్ర్య భావాలతో సందడిగా మారింది. కార్యక్రమంలో సీఈఓ శోభారాణి మాట్లాడుతూ "రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు నాంది పలికిన మహత్తర పత్రం. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించి ఆచరణలో పెట్టాలి" అని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు విధులు కూడా సమానంగా పాటించడం అవసరమని ఆమె పేర్కొన్నారు. తరువాత అధికారులు, సిబ్బంది కలిసి రాజ్యాంగ ప్రమాణాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శోభారాణి, ఎంపీడీఓ ఆర్. భాస్కర్, ఎంపీఓ మజీద్, సూపరింటెండెంట్ ఏ. సత్యనారాయణ రెడ్డి, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లే దళితులకు న్యాయం

### కోదాడలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

కోదాడ టౌన్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఆర్పీఎస్ తెలంగాణ ఆధ్వర్యంలో బుధవారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతబాబు మాదిగ ఆధ్వర్యంలో నాయకులు బొడ్రాయి బజారులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతబాబు మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశంలోని దళితులకు సామాజిక న్యాయం జరిగి రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని అన్నారు. నేడు దళితులు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలలో ముందంజలో ఉన్నారంటే అది భారత రాజ్యాంగం అంబేద్కర్ చేసిన కృషి ఫలితమేనని ఆయన సేవలను కొనియాడారు. పట్టణ



అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై పులి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, మండల అధ్యక్షుడు నారకట్ల ప్రసాద్, సోమపంగు శ్రీను, పులి నాగులు, సైదులు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మునగాల, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) మునగాల మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎం.ఎస్.పి మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి



జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను అందించిందని, నవంబర్ 26 భారత ప్రజాస్వామ్య చరిత్రలో సువర్ణదినమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కత్తి శ్రీను, మాజీ నాయకులు ఎల్.శ్రీను, నాయకులు కొత్తపల్లి నరసయ్య, సోమపంగు గోపి, వెంకట్, గద్దల వీరబాబు తదితరులు పాల్గొని రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన గట్టుపల్లి నర్సిరెడ్డి

నాంపల్లి, నవంబర్, 26 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి



సందర్శించారు. ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరును పరిశీలించారు. రైతులు కల్లాల దగ్గర ధాన్యం ఆరబెట్టుకొని రావాలని, తాలు లేకుండా తేమశాతం 17% మించకుండా నాణ్యత ఉండేలా చూసుకోవాలి. మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర పొందాలన్నారు. అదేవిధంగా సకాలంలో సరిపడే గోనె సంచులు, లారీలు సమయానికి వచ్చే విధంగా చూడాలని పై అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఇన్చార్జి సీఈవో నిలేష్ కుమార్ మరియు సంఘ సిబ్బంది వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో ఇరువురి అరెస్ట్

### 3.2 తులాల బంగారం, బైకు స్వాధీనం

మిర్యాలగూడ, నవంబర్ 26, (ప్రజాజ్యోతి): బైక్ పై తిరుగుతూ మహిళల మెడలో బంగారు గొలుసు లు అపహరిస్తున్న చైన్ స్నాచర్ ని మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డీ ఎస్పీ కె. రాజశేఖర్ రాజు వివరాలు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మందడి వినోద్ తాగుడు, పేకాట లాంటి జల్సాలకు అలవాటు పడిఅందినకాడికి అప్పులు చేశాడు. అప్పు తీర్చాలంటూ రుణదాతల వత్తిడి పెరగడంతో, అప్పులు తీర్చేందుకు దొంగ తనాలు చేసేందుకు నిర్ణయించుకున్నాడు. దానిలో భాగంగా ఈ నెల 14న మిర్యాలగూడలోని బంగారుగడ్డ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను బైక్ పై అనుసరించి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. దొంగిలించిన బంగారాన్ని హుజూర్ నగర్ కి చెందిన తన స్నేహితురాలు షేక్ నజ్మా కి ఇవ్వగా ఆమె శ్రీ రాం ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి రూ.2లక్షల 30 వేలు లోన్



తీసుకొచ్చింది. ఆ సొమ్ముతో 80 వేలు అప్పులు తీర్చి, మిగతాది పేకాట ఆడి నష్ట పోయాడు. కాగా మళ్ళీ దొంగతనం చేసేందుకు బుధవారం మిర్యాలగూడ కి వచ్చిన వినోద్ వాహనాన్ని పోలీసులు రౌండ్ దగ్గర నిలిపి విచారించగా పారి పోయేందుకు యత్నించగా అదుపులోకి తీసుకొని విచారించడం తో నేరం ఒప్పుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. వినోద్ వద్ద 3.2 తులాల బంగారం, సెల్ ఫోన్, బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు, అతని స్నేహితురాలు నజ్మా ని కూడా అదుపులోకి తీసుకొని కోర్టు కు రిమాండ్ కి తరలించినట్లుపేర్కొన్నారు. కేసు చేదనలో ప్రతిభచూపిన టూ టౌన్ సీఐ జెట్టి సోమనర్సయ్య, ఎస్సై రాంబాబు, ఏ ఎస్సై చంద్రయ్య, స్వర్ణ, అక్బర్, లక్ష్మయ్య, రామకృష్ణ లను డీ ఎస్పీ ప్రత్యేక కంగా అభినందించారు.

## హుజూర్ నగర్ కు మణిహారం లా ఔటర్ రింగ్ రోడ్

### -రాష్ట్రము లోనే మొదటి సారిగా ఆర్ బి గెస్ట్ హౌజ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

### -రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి) హుజూర్ నగర్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్ మణిహారం లా ఉంటుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 6.0 కోట్ల ఉంటుందని, ఔటర్ రింగ్ రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం 7.5 కోట్లతో నిర్మాణం జరుగుతున్న జూనియర్ కాలేజీ, 4.5 కోట్లతో నిర్మాణం జరిగిన డిగ్రీ కాలేజీ, 8.0 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న డివిజనల్ కార్యాలయం, ఆర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించి పబ్లిక్ లీజ్ పద్ధతి ద్వారా అద్దెకు ఇవ్వాలని తద్వారా లభించే అద్దె ఆదాయాన్ని కార్యాలయ భవనం లో మెరుగైన సౌకర్యలతో మౌలిక వసతుల





రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఔటర్ రింగ్ రోడ్డు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2013 లో 22 కోట్ల రూపాయలతో పట్టణానికి ఒక వైపు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించామని, తిరిగి ఇప్పుడు 6 కోట్ల రూపాయలతో రెండు కిలోమీటర్లను పూర్తి చేసి హుజూర్నగర్ పట్టణానికి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో పట్టణంలోకి వాహనాలు రాకుండా బయట నుండే వెళ్లడంతో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా %ఆర్% బి గెస్ట్ హౌస్ నిర్మాణం పనులను మంత్రి పర్యవేక్షించి పనుల నాణ్యత పాటిస్తూ, మే నెల చివరి నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. తదుపరి ఆర్ %అండ్% బి గెస్ట్ హౌస్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రములోనే మొదటి సారిగా ఆర్ %అండ్% బి గెస్ట్ హౌజ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని అభివృద్ధి చేసుకోవచ్చు అని తెలిపారు. ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. కార్యక్రమాలలో ఆర్ %అండ్% బి ఈఈ సీతారామయ్య, డి ఈ రమేష్, టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి డి ఈ రమేష్, ఇరిగేషన్ ఈ ఈ రామ కిషోర్, డి ఈ సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరైనారు.

## కన్నుల పండుగగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణమహోత్సవం

మిర్యాలగూడ, నవంబర్ 26, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణం లోని పెద్ద బజారు నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ



వెంకటేశ్వర స్వామి 33 వ, వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి తెల్లవారుజామున సుప్రభాత సేవ, అభిషేకము, మామిడి తోరణం, అలంకరణ, బాలభోగం, పల్లకి సేవ ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు పురాణం రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామివార్ల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ అనంతరం ఆశీర్వచనం తీర్థ గోష్ఠి, అన్నప్రసాద వితరణ, పవళింపు సేవతో స్వామివారి కళ్యాణ ముగింపు వేడుక కనుల పండుగగా జరిగినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రంగయ్య, గొళ్ళ రంగయ్య తెలిపారు. ఈ వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలి

కోదాడ టౌన్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రక దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు స్థానిక డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్రను



కొనియాడుతూ, పౌరులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని తీర్చిదిద్ది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపంగు రమేష్, గంధం పాండు, కాంపాటి పుల్లయ్య, షేక్ బాబా, గంధం రంగయ్య, పీఎం శ్రీనివాసరావు, కర్ల సుందర్ బాబు, కార్ల నరసయ్య, పిడమర్తి గాంధీ, కారుమంచి శ్రీనివాసరావు, దొంగరి శ్రీనివాసరావు, గంధం శ్రీను, షేక్ మస్తాన్, కాసర్ల రాజు, బొల్లె శ్రీను, కుడుముల గోపి, కోలికపంగు శ్రీను, కుడుముల బాలు శ్రీను, షేక్ నబీ, బచ్చలకూరి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సబ్జెక్టు పై పాఠశాల సముదాయ సమావేశం






**భిక్కనూరు, నవంబర్ 26 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో తెలుగు సబ్జెక్టు పైన పాఠశాల సముదాయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బీబీపేట,దోమకొండ, మండలాల చెందిన తెలుగు భాష ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి మాట్లాడుతూ.. తెలుగు భాష ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలుగులో రాయడం చదవడం క్షుణ్ణంగా నేర్పించాలని, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థులకు సమర్థవంతంగా వినియోగించుకునేటట్లుగా చర్యలు తీసుకోవాలని, విషయ పరిజ్ఞానం, అవగాహన, పుస్తక పఠనం లాంటివి విద్యార్థుల్లో మెరుగుపరిచి మాతృభాషను విద్యార్థులు అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని,ప్రస్తుతం ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాల బోధన జరగడం వల్ల విద్యార్థిని విద్యార్థులు తెలుగులో రాయడానికి చదవడానికి ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వారికి సరళమైన విధంగా తెలుగు పాఠ్యాంశాలను బోధిస్తూ ఎటువంటి దోషాలు లేకుండా తెలుగు రాయడం, చదవడం పైన ఉపాధ్యాయులు యొక్క దృష్టి సారించాలని పేర్కొన్నారూ. ఈ సమావేశంలో సిఆర్పి సత్యనారాయణ, మండలాలకు చెందిన 40 మంది తెలుగు భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాండూర్ నుంచి శబరిమలకు సైకిల్ యాత్ర



**నాగిరెడ్డి పేట్,నవంబర్ 26(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి మాలధారణడు భీమ్‌రెడ్డి,మిసాన్ పల్లి గ్రామానికి గోపాల్ తాండూర్ నుండి శబరిమలకు సైకిల్ యాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామంలోని త్రిలింగేశ్వరా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. తాండూర్ నుండి శబరిమల ఎనిమిది వందల కిలోమీటర్లకు సైకిల్ యాత్రగా బయల్దేరనున్నట్లు అయ్యప్ప స్వాములు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు స్వాములకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు,తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహారెడ్డి గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణనికి భారీ విరాళాలు



**గాంధారి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి బుధవారం స్థానిక దాతలు ఉదారంగా విరాళాలు అందించారు. ఆలయ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా గోతి టీకా రామ్ రూ. 51,051, బీడల దేవి సింగ్ రూ. 50,000 విరాళాలను ఆలయ కమిటీ సభ్యులకు స్వయంగా అందించారు. దేవస్థాన అభివృద్ధికి సహకరించిన దాతలందరికీ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని కోరుకుంటూ, గుర్జాల్ తాండ గ్రామ ప్రజలు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ దశరత్ నాయక్, పెల్య సాయిమాల్, గోతి సాయిమాల్, ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

– భారత రాజ్యాంగాన్ని గర్వించేలా కృషిచేసిన మహనీయుడు డాక్టర్ ఆర్ అంబేద్కర్

– ఎఫ్ఆర్‌వో రవి మోహన్ బట్




**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్. 26** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో బుధవారం ఉదయం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థంకోరకు ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో 'సంవిధాన్ దివస్' అని కూడా పిలువబడే రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. 1949 నవంబర్ 26న, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందన్నారు. ఇది 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం పట్ల పట్టుదలతో చేసిన సేవలు విధివిధానాలు కృషి వెలకట్టలేనివనీ అన్నారు. నవంబర్ 26వ తారీకున భారతదేశంలో రాజ్యాంగబద్ధకంగా ఒక చట్టం ఉండడం గర్వకారణమని ఎఫ్ఆర్ఓ రవి మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ రాకేష్ బీట్ ఆఫీసర్ గణేష్ డ్రైవర్ మోహిన్ ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి

**నిజామాబాదు రూరల్: నవంబర్, 26 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామంలో విషదఛాయ నెలకొంది. గ్రామానికి చెందిన మాలవత్ మోజీరామ్ వారి తల్లి ఇటీవల పరమపదించిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి బుధవారం వారి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెనువెంటనే మిత్రులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు కూడగడ్డడంతో మాలవత్ కుటుంబం వద్ద ఆ ప్రదేశం కొద్ది సేపు రాజకీయ %-% సామాజిక ప్రముఖులతో నిండిపోయింది. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ భాస్కర్ రెడ్డి, "ఇలాంటి సమయంలో ప్రతి కుటుంబానికి తోడుగా నిలబడడం మన బాధ్యత. పార్టీ తరపున ఎప్పుడైనా సహాయం అందుబాటులో ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ సింగ్, జే. భాస్కర్, మోహన్, గురజాల నరేష్, గజన్ లాల్, ఫిఫావత్ జగన్, ఓమ్లా తిరుపతి, బాపూరావు తదితరులు కూడా పాల్గొని మాలవత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గ్రామస్తులు, నాయకులు కలిసి సానుభూతి తెలపడంతో మాలవత్ కుటుంబం భావోద్వేగానికి లోనైంది.



# 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

– 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి – సీఐటీయు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 26. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని అలాగే రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను అమలు చేయడానికి తీసుకొచ్చిన ఆర్డినెన్స్ లను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల కిందికి తీసుకొచ్చి దేశంలో ఉన్న కార్మిక రంగాన్ని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేటందుకు ప్రయత్నిస్తుందని ఈ కోడ్లు కార్మిక వర్గానికి సమ్మెకు కనీస వేతన చట్టం మరియు పనిగంటలు గ్రాటివిటీ ఈపీఎఫ్ పీఎఫ్ వంటి హక్కులను రాకుండా నిర్వీర్యం చేస్తుందని కోడ్ (2019) పారిశ్రామిక సంబంధాల మరియు(2020)కోడ్ సామాజిక భద్రత( 2020 )కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020) లు 2020లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల అమల్లోకి వస్తున్నాయని కేంద్రం ప్రకటించడాన్ని అన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముధం అరుణ్ కుమార్ రైతు సంఘం నాయకులు మోహన్ పటేల్ దశరథ్ స్వామి శీను కృష్ణంరాజు గంగారాం సాగర్ ఈశ్వర్ సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ప్రేరణ అవార్డు ఎంపిక



**మోర్తాడ్26(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ప్రద్యుత్ తయారు చేసిన ప్రాజెక్ట్ వార్నింగ్ వాయిస్ ఈఫ్ చిల్డ్రన్ అర్ ఇన్సైడ్ ది కార్ లాక్డ్ అనే అంశం పై రాష్ట్ర స్థాయిలో ఎన్నికైనట్లు గైడ్ టీచర్ వినోద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు విద్యార్థికి సహకరించిన కే వినోద్ ను ఉపాధ్యాయ బృందం అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ప్రభాకర్ ఉపాధ్యాయులు ఎన్ అశోక్ టి దీపిక ఎంరవీందర్ జి రవి జి ఇందిరా బి శకుంతల టి రాము భూలక్ష్మి పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో భారత రాజ్యాంగ 76వ దినోత్సవం



**మోర్తాడ్ నవంబర్26(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద డిఎస్ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం చాలా గొప్పదని ప్రజాప్రతినిధులు అందరూ భారత రాజ్యాంగం ప్రకారం ధర్మం నీతి నిజాయితీగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలెం రాజారాం ఉపాధ్యక్షులు ఎంరాజేందర్ కాశీరాం బాలాజీ ప్రధానకార్యదర్శి డి బాబురావు సలహాదారులు బి సాగర్ పాలెం కాసిం పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంపీడీవో



**కమ్మర్ పల్లి నవంబర్ 26,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలము లో స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ బుధవారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. కోనాపూర్, కేసి తండా, గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఒక్కొక్కటిగా సందర్శించి,అక్కడి సౌకర్యాలను పరిశీలించరు. అధికారులు ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సమయానుకూలంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించరు. అయన వెంట, గ్రామాల కార్యదర్శిలు ఉన్నారు.

## భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు విధుల గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

– కమ్మరిపల్లి ఎంపీడీవో రాజ శ్రీనివాస్





**కమ్మర్‌పల్లి నవంబర్ 26,ప్రజా జ్యోతి.** భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు మరియు విధుల గురించి ప్రతి విద్యార్థి తెలుసుకొని ప్రవర్తించాలని కమ్మర్పల్లి మండలం అభివృద్ధి అధికారి చింత రాజ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కోనాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల చే రాజ్యాంగ ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాథమిక హక్కులు మరియు విధులు ఒకదానికొకటి విడదీయరానివని, ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయని, హక్కులు పౌరుల స్వేచ్ఛ మరియు అభివృద్ధికి తోడ్పడితే, విధులు సమాజం పట్ల బాధ్యతను తెలియజేస్తాయని తెలిపారు. పాఠశాల దశలో విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించుకుంటే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. పౌరులు తమ విధుల నిర్లక్ష్యం చేస్తే సమాజంలో అరాచకం మరియు అస్థిరత్వం ఏర్పడే ప్రమాదం ఉందని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఎంపీవో సదాశివ్, కోనాపూర్ పంచాయతీ సెక్రెటరీ నవీన్, ఉపాధ్యాయులు ధర్మేందర్, అరవింద్, గీత,హైమవతి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మార్వో మున్సిపాలిటీపర్మిషన్లు జారీ చేయాలి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 26** నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపల్ పరిధిలోని సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ కోరు విషయము బాపూజీ నగర్ కాలనీలో ఆలయ నిర్మాణం కోసం గత ప్రభుత్వం కేటాయించిన భూమికి ఇప్పటికీ మున్సిపాలిటీ నుండి ఎమ్మార్వో నుండి పర్మిషన్లు జారీ కాకపోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 355, 356 సర్వే నంబర్లలో ఉన్న ఈ స్థలాన్ని అధికారికంగా ఆలయ నిర్మాణానికి అప్పట్లో ప్రభుత్వం కేటాయించినప్పటికీ, నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులు ఆలస్యమవుతున్నాయి. ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం "గత ప్రభుత్వం అధికారికంగా స్థలం ఇచ్చింది. కానీ పర్మిషన్ లు ఇవ్వకపోవడం వల్ల ఆలయ నిర్మాణం ప్రారంభం కావడం లేదు. మేము ఎవరితోనూ గొడవలు లేకుండా, సక్రమంగా పూజా కార్యక్రమాలు జరిపే దేవాలయం నిర్మించాలనుకుంటున్నాం. వెంటనే మున్సిపల్ అధికారులు పర్మిషన్లు జారీ చేయాలి" అని కోరుతున్నారు. స్థానిక పెద్దలు, మహిళలు, యువకులు కలిసి మున్సిపాలిటీకి ఈ విషయంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దేవాలయ నిర్మాణం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని, కాలనీవాసుల ధార్మిక అవసరాలు తీర్చబడతాయని వారు పేర్కొన్నారు. ఇక ఈ అంశంపై ఎమ్మార్వో మున్సిపల్ అధికారులు స్పందించాలని, కేటాయించిన భూమికి అనుగుణంగా సత్వరమే పర్మిషన్ జారీ చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**మోర్తాడ్ నవంబర్ 26(ప్రజా జ్యోతి)** ఏరుగట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది వీరుల త్యాగఫలంగా స్వాతంత్రం లభించగాదేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్లేందుకు రాజ్యాంగం తోడుపడిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశానికి ఉందని గుర్తు చేశారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పురస్కరించుకొని 2015 నుంచి రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారత్ ను రాజ్యాంగంలో నిర్వచించారని 8 దశాబ్దాలుగా భారతదేశం ఐక్యంగా సుస్థిరంగా ముందుకు వెళుతుందనేందుకు రాజ్యాంగంలోనే ఉన్నత ఆశయాలే కారణమని హెచ్ఎం వివరించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ట్వింకిల్ కుమార్ గంగామోహన్ స్కూల్లో వివిధ పోటీలను డ్రాయింగ్ కాంపిటీషన్లో 40 మంది విద్యార్థులకు పైగా పాల్గొన్నారు. రాజ్యాంగ పీఠికను దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వ్యాసరచన క్విజ్ డ్రాయింగ్ కాంపిటీషన్ స్పీచ్ సాంగ్స్ వంటి వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మునీరుద్దిన్ ప్రసాద్ రాజశేఖర్ సమిత ఎస్ శ్రీనివాస్ రాజేందర్ జ్యోతి రిషిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మా వినతి పరిగణలోకి రాదా సార్? జిల్లా అధికారుల్లారా



**కమ్మర్‌పల్లి నవంబర్ 26,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలంలోని అమీర్ నగర్ గ్రామ పంచాయతీకి ఇప్పటివరకు ఒక్కసారి కూడా సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్ రాలేదని ఇదే సంవత్సరం జనవరి 24వ తేదీన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో అమీర్ నగర్ గ్రామానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కావాలని వినతి పత్రం అందజేశారు. ఆ వినతి పత్రం విషయం ఏమైందని ఈరోజు వెళ్లి అడగగా దానిపై అసలు చర్చించనట్టు, అసలు విచారణని చేపట్టనట్టు తెలిసింది. జనవరి లో ఇచ్చిన వినతిని ఇప్పటివరకు జిల్లా పంచాయతీ అధికారి ఎటువంటి విచారణ జరుపక పోగా,విధులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు స్పష్టంగా కనబడుతుంది. అధికారుల ఇంత కాలయాపన జరగబట్టే జరగాల్సిన నష్టం జరుగుతూనే ఉంది. సామాన్యులు అణగారి నా ప్రజలు ఉన్నతాధికారులకు తమ సమస్యల పట్ల వినతి పత్రాలు అందజేస్తే ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని అమీర్ నగర్ ఎస్సీ లు వాపోయారు. అయ్యా పంచాయతీ రాజ్ వ్యవస్థ పుట్టిన నుండి మా గ్రామ ఎస్సీలు కేవలం అసలు మాకు పాలకులుగా మారే అవకాశం ఈ పంచాయతీరాజ్ చట్టంలో మా గ్రామ ఎస్సి లకు రిజర్వేషన్ కల్పించబడలేదా.? ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నారో తెలియదు, ఇంతకముందు రెండుసార్లు బీసీ రిజర్వేషన్ ఇప్పుడు కూడా మళ్ళీ బీసీ,అంతకుముందు ఓసి రిజర్వేషన్ వచ్చింది,ఒకసారి ఎస్టీ రిజర్వేషన్ కానీ మా ఎస్సీల రిజర్వేషన్ స్థానం ఎందుకు రావడం లేదు.

# రెండు దూడలకు జన్మనిచ్చిన ఆవు క్షేమం



నారాయణఖేడ్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం చప్తాకే గ్రామంలో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఆవు రెండు దూడలకు జన్మనివ్వడం చిత్రం. నారాయణఖేడ్ మండలం, చప్తాకే గ్రామంలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జంబ శేషికాంత్ ఆవు ఒకేసారి రెండు దూడలకు జన్మనివ్వడంతో గ్రామంలో ఆనందం నెలకొంది. సాధారణంగా ఆవులు ట్విన్స్ కు జన్మనివ్వడం అత్యంత అరుదు కావడంతో గ్రామమంతా చర్చనీయాంశమైంది. మంగళవారం తెల్లవారుజామున ఆవు ప్రసవం జరుగగా, వరుసగా రెండు ఆరోగ్యమైన దూడలు పుట్టడం చూసి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో శేషికాంత్ ఇంటికి చేరి దూడలను వీక్షించారు.స్థానిక పశువైద్యులు ఈ ఘటనను అరుదైనదిగా పేర్కొంటూ, దూడలకు ప్రత్యేక సంరక్షణ అవసరమని సూచించారు. రెండు దూడలు పుట్టడం తో రైతు కుటుంబానికి అంతు చిక్కని ఆనందంలో మునిగిపోయారు. గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చప్తాకే గ్రామంలో ఈ అరుదైన జననం గ్రామ ప్రజలకు ఆనందం, కుతూహలం నింపింది. గ్రామస్తులు విక్షిస్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన వివిధ పార్టీల నాయకులు



హత్నూర ప్రజా జ్యోతి నవంబర్ 26. హత్నూర మండలంలోని దౌల్తాబాద్ శివారులో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం వీటితోపాటు మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి. దౌల్తాబాద్ మాజీ ఉపసర్పంచ్ దుర్గం గౌడ్. మండల మైనార్టీ నాయకుడు అజీజ్. మహమ్మద్ గౌస్ ఆబేద్. జోగయ్య. ఈశ్వర్. వీటితోపాటు టిఆర్ఎస్ నాయకులు మాజీ మండల ప్రెసిడెంట్ నర్సింలు. ఆమ్రాది జగదీష్. దౌల్తాబాద్ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజ్జు పటేల్ కిషన్ గౌడ్. తుమ్మలపల్లి కిషోర్. బిజెపి మండల అధ్యక్షుడు. నాగ ప్రభువు గౌడ్ బిజెపి జిల్లా నాయకుడు. బిట్ల మహేష్. ఎమ్మార్పీఎస్ నాయకులు. బీఎస్పీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఏం రాజేశ్వర్. పి కృష్ణ. మహమ్మద్ మునీర్. తదితరులు విగ్రహానికి పూలమా ల నివాళు లర్పించారు. మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి. చిత్రపటానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు చిత్రపటానికి పూలమాలవేశారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

– ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు





వెల్దుర్తి ప్రజా జ్యోతి నవంబర్ 26 రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తి ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బాలకృష్ణ రాజ్యాంగం గురించి మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగ ఆమోదం పొందిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అలాగే భారత రాజ్యాంగాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు మరియు అధ్యాపకులు శ్యామయ్య, మహేష్ గౌడ్, స్వామి, మదన్ మోహన్, శ్రీనివాస్, మాలతీదేవి, సునీల్,రేణుక దేవి మరియు అధ్యాపకేతర సిబ్బంది ఇమ్రాన్ అక్బర్ లు పాల్గొనడం జరిగింది.

# రాజ్యాంగ విలువలే దేశానికి పట్టుకొమ్మలు

– ప్రధానోపాధ్యాయులు హుస్సేన్, సమీరా నజ్మీన్
– ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) రాజ్యాంగ విలువలే దేశానికి పట్టుకొమ్మలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు ప్రొఫెసర్ హుస్సేన్, సహాయ ఉపాధ్యాయునిరాలు సమీరా నజ్మీన్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం మండలంలోని పెద్ద చింతకుంట, నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా అధ్యాపక బృందం 'రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్' చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం, వర్తమానం, భవిష్యత్తు వంటి అంశాలపై మాట్లాడారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, రాజ్యాంగం మూల విలువలను తెలియజేస్తూ ఉపన్యాసించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆడెప్ప, రమేష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ధృవీకరణ పత్రాలకు దరఖాస్తులు చేయాలి

– టీఎస్ టీఎస్ జిల్లా మేనేజర్ ప్రదీప్ కుమార్



నారాయణా%శ్రీ%ఖేడ్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి) నియమ నిబంధనల ప్రకారం కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు జారీ చేయబడాలంటే వినియోగదారులు సరైన విధంగా దరఖాస్తులు చేయాలని టీఎస్ టీఎస్ జిల్లా మేనేజర్ ప్రదీప్ కుమార్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలోని మీసేవ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాలలో అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీసేవ నిర్వాహకులతో మాట్లాడుతూ%ౌ% ఎన్నికల్లో పోటీ చేయదలిచిన అభ్యర్థులు కుల, నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకుంటారని, వాటిని పరిశీలించే సమయంలో ఎటువంటి లోపాలు లేకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులు చేయాలని తెలిపారు. వినియోగదారులు మీసేవ కేంద్రాలకు విచ్చేసినప్పుడు వారికి మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సయ్యద్ షరీఫ్, ఆపరేటర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నల్ సూచిక ఏదైనా.. నిర్లక్ష్య వైఖరే

– నియంత్రికను పాటించని వాహనదారులు – ఇక్కట్లు ఎదుర్కొంటున్న పాదచారులు



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలోని చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసినప్పటికీ, వాహనదారులు అనాలోచిత, నిర్లక్ష్యం వైఖరి చూపుతున్నారు. రెడ్ లైటు పడిన కూడా ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనదారులు అదేమి పట్టనట్టు ముందుకు దూసుకెళ్తున్నారు. గ్రీన్ సిగ్నల్ సూచికను అనుసరించి ముందుకు సాగిన వాహనాలకు, అటువైపు సిగ్నల్ బ్రేక్ చేసి వచ్చి మధ్యలో నిలిచిపోవడంతో వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. వాహనదారులు సిగ్నల్ నియమాలను పాటించకపోవడంతో పాదచారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నియంత్రిక సూచికలను ఉల్లంఘించి సిగ్నల్ జంప్ చేసే వారికి సీసీ కెమెరాల ఆధారంగా సంబంధిత ట్రాఫిక్, పోలీసులు ఈ చలాన్ విధించాలని పాదచారులు కోరుతున్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు



సిద్ధిపేట , నవంబర్ 26 , (ప్రజా జ్యోతి) : పట్టణ ప్రజలు బాధ్యతగా మున్సిపల్ వాహనాలకు మాత్రమే చెత్తను ఇవ్వాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు.బుధవారం వేములవాడ కమాన్ రహదారిలో బహిరంగంగా చెత్త వేయడం గమనించిన 16వ వార్డు నివాసి ఐలాపురం దేవయ్యకు 1500 రూపాయలు , 17వ వార్డుకు చెందిన సుతారి పోచయ్యకు 500 రూపాయల జరిమానాలు విధించడంతోపాటు, వారు వేసిన చెత్తను వారిచేతే తొలగింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఇంటికి ప్రతిరోజూ ఉదయం చెత్త సేకరణ వాహనం చేరుతున్నప్పటికీ, కొందరు గృహాలు, దుకాణాలు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ టీంను నియమించినట్లు తెలిపారు. ఈ బృందాలు ఉదయం నాలుగు గంటల నుంచే పర్యవేక్షణ ప్రారంభించి, ఉల్లంఘన చేసిన వారిని గుర్తించి కఠినంగా చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు.

# పటిష్ట రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్యం మనుగడ


– మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



తొగుట నవంబర్ 26,(ప్రజాజ్యోతి):- భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగమే బలమని, ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పిస్తూ జాతీయ ఐక్యత సమగ్రతకు పెద్దపీట వేస్తుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుదవారం తొగుట మండలం లోని వెంకట్రావుపేటలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో రాజ్యాంగ నిర్మాతల సహకారం మరువలేమన్నారు. రాజ్యాంగంలోని నిబంధనలు ప్రజాస్వామ్యంకు రక్షగా నిలుస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలు మరువలేనివని, ఆ మహనీయుల ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బండారు స్వామి గౌడ్, ఈదుగళ్ల పర్శరాములు, క్యాస శివకోటి, పాత్కుల బాలేష్, డా:కుమార్, కల్లెపు యాదగిరి, పులిగారి గణేష్, అజామ్, జహంగీర్, బెజ్జనమైన కృష్ణ, పోచయ్య, ఆడెపు శ్రీనివాస్, వడ్డె శేఖర్, వడ్డె యాదగిరి, ఈదుగళ్ల స్వామి, నరేష్, సాయిలు, మధు, ఎర్రోళ్ల ఎల్లం, బాలు బెజ్జనమైన గణేష్, యాదగిరి, చింటు, లింగం తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో అనంతసాగర్ విద్యార్థులు

– ఆనందం వ్యక్తం చేసిన పాఠశాల సిబ్బంది





చిన్నకోడూరు, నవంబర్26,(ప్రజా జ్యోతి):- ఉత్తర తెలుగు సంఘం నిర్వహించనున్న అంతర్జాతీయ బాల రచయిత సమ్మేళనంలో పాల్గొనేందుకు అనంతసాగర్ పాఠశాల విద్యార్థులకు అవకాశం దక్కినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు.ఈ నెల 30 న ఉత్తర అమెరికా తెలుగు సంఘం బాల సాహిత్య భేరి నిర్వహించనుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు విద్యార్థులు ఈ సమ్మేళనంలో 101 మంది పాల్గొంటారని, అందులో తమ పాఠశాల విద్యార్థులు విశ్వతేజ, రవిశ్రేయని ఎంపికవటం సంతోషంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు బైతి దుర్గయ్య ఆనందం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సర్లు,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు,ప్రఖ్యాత బాల సాహితీ వేత్తలు పాల్గొంటున్న కార్యక్రమంలో అనంతసాగర్ విద్యార్థులు ఎంపికకు అవకాశం కల్పించిన తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్,సమన్వయ కర్త శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# నిరుపేదలకు ఆర్థిక సహాయం



సిద్దిపేట రూరల్ , నవంబర్ 26 , (ప్రజా జ్యోతి) : నిరుపేద ప్రజలకు సేవ అందించడంలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం సిద్దిపేట వాసవి క్లబ్,వాసవి క్లబ్ వనిత సంయుక్తంగా స్థానిక వైశ్య భవన్ లో మూడ మల్లికార్జున్,సోమ శివకుమార్ వనజ దంపతుల ఆర్థిక సహాయముతో పదిమంది పేదలకు 10 కిలోల బియ్యము,పదిమంది పేదలకు 300 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి మాట్లాడుతూ అన్నపూర్ణ పథకం, పెన్షన్ పథకం ద్వారా నెలనెలా పేదలకు చేయూత అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా కోశాధికారి సోమ వనజ, వైస్ గవర్నర్ మంకాల నవీన్ కుమార్, డీఎస్ఓ చిన్న రాజేంద్ర ప్రసాద్, జోన్ చైర్మన్ చక్కిలం రవి, మాజీ అధ్యక్షుడు సోమశెట్టి , అధ్యక్షుడు మురంశెట్టి కుమార్, చిగుళ్లపల్లి మంజుల, ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి సత్యనారాయణ, గ్రీటింగ్స్ చైర్మన్ మర్యాల వీరేశం, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడి బడి సమీపంలో వైన్స్ షాపులపై బీజేపీ ఆందోళన



సిద్దిపేట అర్బన్ , నవంబర్ 26 , (ప్రజా జ్యోతి) : భక్తుల మనోభావాలకు భంగం కలిగించేలా దేవాలయాల దగ్గర లో వైన్స్ దుకాణాలకు అనుమతులు ఇవ్వడం సబబుకాదని పట్టణ బీజేపీ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ అన్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తాలో ఉన్న దాసా ఆంజనేయ స్వామి గుడి సమీపంలో నడుస్తున్న వైన్స్ షాపులను వెంటనే తొలగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ గుడి సమీపంలో వైన్స్ షాప్ నడపడం భక్తుల మనోభావాలకు భంగం కలిగించడమేనని అన్నారు. కేవలం 20 మీటర్ల దూరంలో ఉన్నా ఎండోమెంట్స్ పరిధిలోకి రాదని అధికారులు సాకులు చెబుతున్నారన్నారు. వెంటనే వైన్స్ షాప్ తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్ల జనార్ధన్, కసనగొట్టు సంతోష్, బొమ్మగోని పద్మ, కెమ్మసరం సంతోష్, బొద్దు సునీల్, చండి సత్యనారాయణ, పిట్ల నరేష్, బంధారం కనకరాజ్, వీర రెడ్డి, కొంగర పవన్, సంతోష్, లక్ష్మారెడ్డి, మహేందర్, సాయిబాబా, ఉమాపతి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మల్గి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి



జహీరాబాద్, నవంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గం మండల పరిధిలోని న్యాల్కల్ మండలం లోని మల్గి మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో భాగంగా మాజీ సర్పంచ్ దంపతులు జట్గొండ మారుతి శిరీష ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో బుధవారం స్వామివారికి అభిషేకం హారతి పూజా కార్యక్రమ నిర్వహించినారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలుచేసి దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదనం చేశారు.

# రాజ్యాంగ విలువలను కాపాడుదాం



సిద్ధిపేట రూరల్ , నవంబర్ 26 , (ప్రజా జ్యోతి) : సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, భావప్రకటన హక్కులు వంటి రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలు ప్రతి పౌరుడి జీవితంలో ప్రతిఫలించాలని జిల్లా కలెక్టర్ కె .హైమావతి అన్నారు. సిద్దిపేటలో బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరై, అధికారులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞను చదివించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించగా, అనంతరం రాజ్యాంగ రూపకల్పనకు ప్రత్యేక కమిటీలు పనిచేశాయని, 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందిందని తెలిపారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి రావడంతో గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా జరుపుతున్నామన్నారు.దేశ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఆమె పిలుపునిచ్చారు.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

– రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





సిద్ధిపేట, నవంబర్ 26 , (ప్రజా జ్యోతి) : పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. టి–పోల్ వెబ్సైట్లో పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్లు, జియోలోకేషన్ వివరాలను నవీకరించాలని సూచించారు.నామినేషన్లు నవంబర్ 27 నుండి 29 వరకు స్వీకరించాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. నామినేషన్ పరిశీలన నుంచి అభ్యర్థుల ప్రకటనా వరకు అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల వ్యయాల నియంత్రణ, ఆచరణ నియమావళి అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ప్రచార పదార్థాల ముద్రణ చేస్తే టిపిఆర్ చట్టంలోని 216వ సెక్షన్ ప్రకారం చర్యలు తప్పవని స్పష్టంచేశారు. ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ప్రతి జిల్లాలో ఎంసీసీ, మీడియా సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు.సీజ్ చర్యల సందర్భంగా రైతులు , ప్రజలు ఇబ్బందులు పడకుండా రశీదు విధానం తప్పనిసరిగా ఉండాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు పరుస్తున్నామని, పోలింగ్ నుండి కౌంటింగ్ వరకు అన్ని ఏర్పాట్లను ముందుగానే పర్యవేక్షించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హామిద్, జెడ్పీ సిఈఓ రమేష్ , అధికారులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలకు హాజరుకావాలి

సిద్ధిపేట రూరల్ , నవంబర్ 26 , (ప్రజా జ్యోతి) : దివ్యాంగుల కోసం ప్రత్యేక క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి సంఘం నుండి దివ్యాంగ సోదర సోదరీమణులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్ధిపేట జిల్లా దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం కెమ్మసారం అశోక్ కోరారు. సిద్ధిపేట క్రీడా స్టేడియంలో నేడు ఉదయం తొమ్మిది గంటలకు క్రీడలు ప్రారంభం అవుతాయని ఆయన తెలిపారు. దివ్యాంగుల ఐక్యతకు ప్రతీకగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల ర్యాలీ






◆ భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన
◆ దిల్ సుక్ నగర్ జోన్ ఏజీఎం సతీష్

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులను ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని అందుకే భారత రాజ్యాంగంపై శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి కనీస అవగాహన కల్పిస్తున్నామని శ్రీ చైతన్య పాఠశాలల దిల్ సుక్ నగర్ జోన్ ఏజీఎం సతీష్ అన్నారు.

హయత్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల సాయి నగర్ బ్రాంచ్ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు భారత రాజ్యాంగానికి సంబంధించిన బోర్డులను చేత భూని హయత్ నగర్ లోని వీధుల వెంట ర్యాలీగా బయలుదేరి భారత రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని తెలిసేలా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటామని,1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజన్నారు.జనవరి 26, 1950లో భారత రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని విద్యార్థులకు వివరించారు.అనంతరం ఆర్ట్ వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క గొప్పదనాన్ని విద్యార్థులకు వివరిస్తూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం గానే నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామన్నారు,వారి గొప్పదనాన్ని తెలుసుకోవలసిన బాధ్యత ప్రతి విద్యార్థిని విద్యార్థిపై ఉందన్నారు. అనంతరం సాయి నగర్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజనీ దేవి గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందని,దీనికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసి రూపొందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రఘువంశీ గారు, ప్రైమరీ కోఆర్డినేటర్ కామేశ్వరి గారు,డీన్ రఘుపతి గారు,సి బ్యాచ్ ఇన్చార్జి సోమయ్య గారు,ప్రైమరీ ఇన్చార్జి స్వరూపారాణి గారు,ఏవో ప్రమోద్ గారు,ప్రైమరీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ బాల చెలిమి కథల పోటీ ఫలితాలు-2025

**హైదరాబాద్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** చిల్డ్రన్ ఎడ్యుకేషనల్ అకాడమీ, బాల చెలిమి సంపాదకులు మణికొండ వేదకుమార్ మార్గదర్శకత్వంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ స్థాయి కథల పోటీని నిర్వహించినట్లు కన్వీనర్ గరిపెల్లి అశోక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బాలల్లో విజ్ఞానం, వినోదం, వికాసం పెంపొందించాలనే లక్ష్యంతో గత కొన్నేళ్లుగా బాల చెలిమి ముచ్చట్లు, కథల సంకలనాలు, పర్యావరణ కథల పోటీలను నిర్వహిస్తూ వస్తోందని తెలిపారు. ఈ స్ఫూర్తితో ఆకర్షణీయంగా రూపొందించిన బాలచెలిమి మాసపత్రికను ప్రచురిస్తోందని అన్నారు. తాజా కథల పోటీలకు రెండు రాష్ట్రాల నుంచీ విశేష స్పందన లభించిందన్నారు. పెద్దలు 214 కథలు, పిల్లలు 714 కథలు, యువతరం 48 కథలు పంపారు. నిపుణుల బృందం ఉత్తమ కథలను ఎంపిక చేసింది. విజేతలకు సమాన నగదు బహుమతులు త్వరలో అందజేయబడతాయని తెలిపారు. ఎంపికైన కథలను పలు సంకలనాలుగా ప్రచురించడమే కాకుండా, ప్రచురణకు అనువైన కథలు బాల చెలిమి పిల్లల పత్రికలో కూడా ప్రచురించ బడతాయని చెప్పారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు, విజేతలకు అభినందనలు తెలిపారు.

**పెద్దలు రాసిన పిల్లల కథలు...** గడువు(ఆకెళ్ల వేంకట సుబ్బలక్ష్మి-హైదరాబాద్?), అదృశ్య దేవత(ఓట్ర ప్రకాష్? రావు-తిరుత్తణి), చందమామపై షికారు(కె.వి.సుమలత-గుడివాడ), ఆరోగ్యమే మహాయోగం(చెన్నూరి సుదర్శన్?-హైదరాబాద్?), ప్రయాణం నేర్పిన పాఠం(జొన్నలగడ్డ శ్యామల-హైదరాబాద్?), ప్రార్థించే పెదవుల కన్నా(నంద త్రినాథరావు-పాట్నా), స్నేహ మధురిమ(పి.ఎల్?.ఎన్?.మంగారత్నం-కాకినాడ), వనదేవత(పుప్పాల కృష్ణమూర్తి- కోదాడ), గూడు మార్చిన కాకి(పోరెడ్డి అశోక్?-ఆదిలాబాద్?), పుష్పవిలాసం(భమిడిపాటి విజయలక్ష్మి-నెల్లూరు), రాజు చేసిన మేలు(బి.వి.పట్నాయక్?-పార్వతీపురం), చిగురించిన విలువలు(మద్దిరాల శ్రీనివాసులు-ఒంగోలు) వెన్నెల(వి.శాంతి ప్రబోధ-హైదరాబాద్?), చిన్న విత్తనం-మహావృక్షం(వెంగళ నరేష్?, అనంతసాగర్), ఫలించిన సాయం(సంగనభట్ల చినరామకిష్టయ్య-ధర్మపురి)

**యువతరం రాసిన పిల్లల కథలు...** చెట్టు ఉపకారం(కట్టోజు నీరజ-సిద్దిపేట), బతుకమ్మ(కె.పావని-హైదరాబాద్?), వ్యవసాయం (గీస శ్రీజ-అదిలాబాద్), అమ్మో కోతులు(చిలుకూరి హరినందన-హైదరాబాద్?), గురుదక్షిణ(పుల్లా మురళీ ఆకాష్?-కర్నూలు)

**బడిపిల్లలు రాసిన కథలు...** చేయూత(ఈ.రేణుక-డోను), ప్లాస్టిక్? వాడిన రవి(వి.రోహిత్?-మంగళగిరి), మూఢ నమ్మకాలు (గంగారపు శృతి-నర్సింలపల్లె), బట్ట సంచి(గుగ్లోత్? పూజ-హవేలిఘనపూర్), నిర్లక్ష్యం(జీరు హారిక-గరివిడి), హెల్మెట్?(డి.స్నీతిక-రాంపూర్), అల్లరి కోతి(ధీరెన్? వంగా-హైదరాబాద్?), పట్టుదల(తనూజ బైరాగి-పట్టేడ తిరుపతి), మట్టి గణపతి(తల్లెల కీర్తి-లక్ష్మీపూర్), మతం(పి.ఆశీష్?-మొయినాబాద్?), ప్లాస్టిక్? భూతాన్ని తరిమేద్దాం(భూక్యా వర్షిత-పాలకొల్లు), ఊరు చేసిన తప్పు(బొక్కల విశ్వతేజ-అనంతసాగర్), మూఢనమ్మకాల ముప్పు (ఎం.మహాలక్ష్మీ-మేళ్లచెర్వు), రంగుల కలలు(ఎస్?.శ్రీవర్ధన్?, నల్లగొండ), పుస్తకం కోసం పోరాటం(సి.హెచ్?.అభిషేక్?, స్టేషన్? ఘనపూర్), సహకారం (సి.హెచ్?.బ్రాహ్మణి-నెల్లూరు) లను ఎంపిక చేసినట్లు తెలిపారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు



## రంగారెడ్డి అర్బన్ జిల్లా యూనిటీ మార్చ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నిజాం నవాబులు అరాచక పాలనకు చరమగీతం పాడి హైదరాబాద్ కు స్వాతంత్రం ఇచ్చిన ధీశాలి పటేల్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.562 సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి,దేశం అంతా ఒక్కటిగా ఉండాలని కృషి చేసిన మహనీయుడు పటేల్ అని కొనియాడిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి సర్దార్ వల్లభాయ్ పటేల్,మన ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో దేశమంతా ఒక్కటై విదేశీ టెక్నాలజీ,విదేశీ వస్తువుల వాడకం తగ్గించి,మన దేశంలో,మన టెక్నాలజీ తో మనం తయారు చేసే స్వదేశీ వస్తువులను వాడుకుందామని పిలుపునిచ్చిన...బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు దేశవ్యాప్తంగా 352 జిల్లాలో నిర్వహిస్తున్న యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ విజేత సూపర్ మార్కెట్ వద్ద నుండి బొల్లారం చౌరస్తా వద్ద గల చైతన్య కాలేజీ వరకు నిర్వహించగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించగా, యువకులు, విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కూకట్పల్లి బీజేపీ నాయకులు కాంతారావు, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, యూత్ అఫ్ఫైర్స్ ఆఫీసర్ ఐజాక్, చైతన్య కాలేజీ ఏజియం రవికుమార్, కార్యక్రమ కన్వీనర్ మణిభూషణ్, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం జాతీయ ఐక్యతా దినోత్సవం గా జరుపుకుంటాం కానీ ఈ సంవత్సరం 150 వ జయంతి ఉత్సవాలు ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ అనే నినాదంతో దేశమంతా జరుపుకోవడం చాలా మంచి విషయమన్నారు, పటేల్ దేశంలోని దాదాపు అన్ని 565 సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చిన మహానాయకుడని, నిజాం నవాబుల అరాచక పాలనను తరిమి కొట్టి హైద్రాబాద్ ప్రజలకు 1948లో స్వాతంత్రం తెచ్చిన మహనీయుడనీ కొనియాడారు. దేశం అంతా ఒక్కటే అని రాజ్యాలను దేశంలో కలిపి అందరూ ఐక్యంగా ఉండాటానికి ఎంతో కృషి చేశారన్నారు. పటేల్ స్ఫూర్తితో మన కోసం,మన దేశం ప్రజల కోసం మోదీ తయారీ రంగానికి,పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి,అన్ని రంగాలకు ఎన్నో సబ్సిడీ స్కీమ్స్ తీసుకొచ్చారని, మనమందరం సర్దార్ వల్లభాయ్ పటేల్,మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తి తో దేశమంతా ఒక్కటై విదేశీ టెక్నాలజీ, విదేశీ వస్తువులు తగ్గించి మన దేశం లో మన టెక్నాలజీ తో మన వాళ్ళు తయారు చేసే వస్తువులు వాడుదామని పిలుపునిచ్చారు,ప్రతి ఒక్కరికి ఇది నా దేశం, నా నేల,నా వాళ్ళు అనే దేశభక్తి ప్రతి ఒక్కరిలో రావాలనీ అన్నారు,ఇక్కడ ప్రతి ఒక్కరూ ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ నినాదంతో స్వదేశీ వస్తువులను వాడుతూ మీ స్నేహితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు అందరితో చెప్పి స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు,అలాగే మీరు ,మీకు తెలిసిన అందరికీ మాదకద్రవ్యాల వాడితే వచ్చే నష్టాలను వివరించి మాదకద్రవ్యాలను వాడకుండా చూడాలని, నాశముక్త భారత్ దిశగా అడుగులువేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాధాకృష్ణ యాదవ్, మహిపాల్ రెడ్డి, అనిల్ గౌడ్, స్రవంతి, కృష్ణంరాజు, సీనియర్ నాయకులు నరేష్, కేశవ, రాఘవేంద్ర రావు, నాగేశ్వర్ గౌడ్,రామరాజు, బుచ్చిరెడ్డి, ఎల్లేష్, హనుమంత్ నాయక్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్, వేణుగోపాల్ రెడ్డి, అరవింద్, శివాసింగ్, బాలు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కుమార్, వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట స్వామి రెడ్డి, గోపాల్ రావు, కుమార్ యాదవ్, నర్సింగ్ రావు, సునీల్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, నరసింహా చారి, భూపాల్ రెడ్డి, పవన్, శ్రీనివాస్, రాము, మహేంద్ర యాదవ్, శివ, రాము, ఇతర నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న కొత్త కుర్మ శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉప ఎన్నికల బరిలో నిలిచి ఘన విజయం సాధించిన వి.నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అసెంబ్లీ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ నవీన్ యాదవ్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ విచ్చేసి తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల ఐలన్నతో కలిసి నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తుర్కయంజాల్‌లో ఘనంగా ప్రగ్మా హాస్పిటల్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లా పూర్ మెట్టు నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ పట్టణ కేంద్రంలో ఆధునిక యుగంలో అన్ని హంగులు అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ప్రగ్మ హాస్పటల్ ను ఘనంగా ప్రారంభించారు.ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వంశీ మోహన్,తన కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వంశీ మోహన్ మాట్లాడుతూ తుర్కయంజాల పరిధిలో ఆత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రి ఏర్పాటు చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే తాను వనస్థలిపురం ఏరియాలో రెండు ఆసుపత్రులు ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్నామని, అక్కడ ప్రజలు తమ సేవలను గుర్తించి ఆదరిస్తుండడంతో తమ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయాలన్న ఉద్దేశంతో మూడవ బ్రాంచ్ తుర్కయంజాల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆసుపత్రిలో కార్డియాలజీ న్యూరాలజీ ఆర్థోపెడిక్స్ వంటి ముఖ్య విభాగాలను ఏర్పాటు చేశామని అత్యవసర చికిత్సల కోసం 24 గంటలపాటు పనిచేసే ఐసీయూ సౌకర్యం అందుబాటులో తీసుకువచ్చామని అధునాతన ఎమ్మారై సిటీ స్కాన్ యంత్రాలను రోగుల సౌలభ్యం కోసం అత్యధిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉంచామని తెలిపారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇకపై దూర ప్రాంతాలకు వెలవలసిన అవసరం లేకుండా ఇక్కడ అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో లో ఉంచామని,అనుభవజ్ఞులైన వైద్యులు నర్సులు ఇతర పారామెడికల్ సిబ్బంది బృందం ఇక్కడ సేవలు అందించడానికి ఏర్పాటు చేశామన్నారు.ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ వంశీ మోహన్ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ మోహన్ కుటుంబ సభ్యులు,జనరల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ రాజకీయ నాయకులు,వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో ఎల్బీనగర్

## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ నవంబర్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మనసురాబాద్ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది జడ్జెస్ కాలనీలో నూతన కమిటీ హాల్ గణేష్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు డివిజన్‌లో కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు, డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, సూరజ్ యేస్దని, రుద్ర యాదగిరి నేత, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అబ్దుల్లా పూర్ మెట్టు నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పారంద స్వామి,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎర్ర రవీందర్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తిరి బీమ్ రాజు,పందికోటి ఎల్లయ్య తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జెనిగి రమేష్ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి,మోకాసు లక్ష్మణ్, దశరథ, కుమార్, సతీష్, వెంకన్న, రాజేష్ విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగం అన్ని గ్రంథాల కన్నా గొప్పదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన సేవలను కొనియాడారు.

# తాండూరు డీఎస్పీని సన్మానించిన అంబేద్కర్ ప్రజా సంఘం నాయకుడు




**తాండూరు నవంబర్ 26 ప్రజా జ్యోతి :** తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్యను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బీజే వెంకటేష్, పలువురు జర్నలిస్టులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ తాండూరు సబ్ డివిజన్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రజా సంఘంతో పాటుగా ఇతర ప్రజా సంఘాలు కూడా శాంతి భద్రతల పరిరక్షణ కోసం మీ అందరి సహకారం ఎంతైనా అవసరం అన్నారు. పోలీసులకు సహకరించడంతోపాటు ప్రజలకు సరైన సూచనలు చేసి ప్రజలకు వారధిగా ఉండాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బి జే వెంకటేష్ ను డీఎస్పీ అభినందించారు. అనివేళలా ప్రజా సంఘాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాంబినా, సీనియర్ పాత్రికేయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రెసా జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నికైన డిటి విజయేందర్..

– ఘనంగా సన్మానించిన దళిత, ప్రజా సంఘాల నాయకులు





**పరిగి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల డిప్యూటీ తాసిల్దార్ విజయేందర్ తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం పరిగి తహసీల్దార్ కార్యాలయంలో వివిధ దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్పల్లి శ్రీనివాస్, దళిత బహుజన ఫ్రంట్ మాజీ అధ్యక్షుడు రత్నం తదితరులు పాల్గొన్నారు. విజయేందర్ ప్రజల సమస్యలను నిస్వార్థంగా పరిష్కరిస్తూ, రెవెన్యూ ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతూ రావడం ప్రశంసనీయమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఇకపై మరింత ఉన్నతస్థాయిలో సేవలు అందించి సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అనిల్ బాబు, జీపీఓలు రమేష్, రాం చందర్, దళిత సంఘాల నాయకులు ప్రేమ్ కుమార్, మంచన్పల్లి భరత్, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను సందర్శించిన జి.సి.డి.ఓ. శ్రీదేవి, ఎంఈఓ గోపాల్



**పరిగి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాలను వికారాబాద్ జిల్లా జి.సి.డి.ఓ. శ్రీదేవి మండల విద్యాధికారి (ఎంఈఓ) ఎం. గోపాల్ బుధవారం సందర్శించారు. పాఠశాల విద్య, వసతి, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. సందర్శనలో భాగంగా జి.సి.డి.ఓ. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అత్యంత ముఖ్యమని, ఆరోగ్యం పరిశుభ్రత ద్వారానే సాధ్యమని తెలిపారు. విద్యార్థులందరూ శుభ్రంగా ఉండేలా కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, విద్యార్థులకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందజేయాలని ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి ఆదేశించారు. హాస్టల్‌ను పరిశీలించిన శ్రీదేవి, విద్యార్థినులందరూ తమ ఆరోగ్య రక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. పాఠశాలలో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా వంటశాల సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో పరిశుభ్రత, విద్య, హాస్టల్ నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు. ఎంఈఓ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం కోసం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించడం తమ బాధ్యత అని, చదువులో మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు పట్టుదలతో సిద్ధం కావాలన్నారు. పాఠశాల హాస్టల్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే పై అధికారులకు తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా కొర్విచెడ్ మల్లన్న జాతర


– భారీగా తరలివచ్చిన భక్తులు – ఊరేగింపుతో పల్లకి సేవ





**బషీరాబాద్ నవంబర్ 26 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామ శివారిలో వెలిసిన మల్లన్న జాతర ఉత్సవాలు పల్లకి సేవ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రాంతంలో వివిధ గ్రామాల నుండి మల్లన్న భక్తులు భారీగా చేరుకొని మొక్కలు తీర్చుకున్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కొర్విచెడ్ గ్రామం నుండి పల్లకి సేవ డోలు డప్పులు వాయిద్యంతో కేరింతలు కొట్టుకుంటూ మల్లన్న దేవాలయానికి చేరుకుని గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి పూజారిచే నైవేద్యం చేయించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, భీమయ్య, శ్రీనివాస్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారీతిన చికెన్ వ్యర్థాల తరలింపు





**యాలాల్ నవంబర్ 26 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో చికెన్ సెంటర్ల వ్యర్థాలు తొలగించే ఆటోల నిర్లక్ష్య ధోరణితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం సాయంత్రం రెడ్డి చికెన్ సెంటర్ ముందు నిలిపిన చికెన్ వ్యర్థాలను తీసుకువెళ్లే ఆటో రోడ్డుకు అడ్డంగా నిలపడంతో ప్రయాణికులు అసహనానికి గురయ్యారు. రోడ్డుకు పక్కన పెట్టు అని అడిగిన కొంత మందిపై దురుసుగా ప్రవర్తించాడు ఆటో డ్రైవర్. ఆటో డ్రైవర్ల మితిమీరిన ఆగడాలతో ప్రతిరోజు లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చికెన్ వ్యర్థాలను తొలగించే ఆటోలతో పాటు, రోడ్డుకు అడ్డంగా ప్రయాణికులకు ఇబ్బంది గురిచేస్తున్న ఆటోలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, పోలీసు వ్యవస్థ ప్రతిస్పందిస్తుందో లేదో వేచి చూడాల్సిందేనని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## రాష్ట్రస్థాయి యస్.జి.ఎఫ్ రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

కరీంనగర్ టౌన్, నవంబర్ 26( ప్రజాజ్యోతి) ఈ నెల 27 నుండి 29 వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా లోని యస్ కె 8 స్పోర్ట్స్ అకాడమీ లో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 5 వ తరగతి కి చెందిన అనిత



బిష్ణోయ్అండర్-11(బాలబాలికల) విభాగంలో,6 వ తరగతి కి చెందిన సునిత బిష్ణోయ్ అండర్-14 (బాల బాలికల) విభాగంలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఎగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన బాల బాలికల ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అనిత, సునిత లు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా॥ఇ. ప్రసాదరావు మరియు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడు సరిగొమ్ముల రాజు లు పాల్గొన్నారు.

## శ్రీరామ భజన మందిరానికి భూమి పూజ

జగిత్యాల టౌన్, నవంబర్26, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని బ్రాహ్మణ విధిలో గల శ్రీరామ మందిరంలో 2025 నవంబర్ 26 బుధవారం రోజున భజన మందిరానికి భూమి పూజ చేశారు.తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ బోర్డు మెంబర్ గా ఉన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్య సాగర్ రావు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులను ప్రాంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



కెసిఆర్ హయంలోనే ఆలయాల అభివృద్ధి జరిగింది అని ధూప దీప నైవేద్యం కింద పూజారులకు నెలకు రూ.12000 ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. బిఆర్ఎస్ హయంలోనే జగిత్యాల పట్టణం,జిల్లా అభివృద్ధి జరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు సమీండ్ల శ్రీనివాస్,అవారి శివ కేసరి బాబు,అనుగాధ నాగేశ్వర్ రావు బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఉమ కాంత్ శర్మ , మేడిపల్లి శ్రీనివాస్ శర్మ సముద్రాల శేషు కొత్తపెల్లి సత్యనారాయణ శ్రీధర ఘనపతి సిరిసిల్ల రఘుపతి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్

జగిత్యాల టౌన్, నవంబర్26,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణం లోని నటరాజ్ చౌరస్తా వద్ద గల నవ్య బాలికల జూనియర్ కళాశాల లో 2025 నవంబర్ 26 బుధవారం రోజున తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు.ఈ ఫుడ్



ఫెస్టివల్ విద్యార్థినులు వివిధ రకాల తెలంగాణ వంటలను తయారు చేసి ప్రదర్శించారు.ఈ ఫుడ్ ఫెస్టివల్ ను పురస్కరించుకుని నవ్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ , ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థినులకు తెలంగాణ సాంప్రదాయ వంటలను పరిచయం చేయడం ద్వారా మన సంస్కృతిని కూడా కాపాడినట్లు అవుతుందని,మన తెలంగాణ వంటలపై విద్యార్థినులకు అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి మొక్కజొన్న సాగుపై అవగాహన సదస్సు

చొప్పదండి, నవంబర్ 26(ప్రజా జ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం దత్తత గ్రామమైన చొప్పదండి లో యాసంగి మొక్కజొన్న సాగుపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త, డా.బి.రాంప్రసాద్ మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న సాగులో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు, కత్తెర పురుగు సమగ్ర యాజమాన్య పద్ధతులు వివరించారు. ప్రస్తుత



పరిస్థితుల్లో పత్తిలో గులాబీ రంగు పురుగు సమగ్ర యాజమాన్యం,లింగకర్షక బుట్టల ఉపయోగం గురించి చెప్పారు. సేద్య విభాగం శాస్త్రవేత్త డా.ఇ. రజినీకాంత్ మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న సాగులో యాజమాన్య పద్ధతులు, జీరోటిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు గురించి తెలియజేశారు.శాస్త్రవేత్త డా.ఇ. ఉ మారాణి మాట్లాడుతూ యాసంగి సాగు కు అనువైన మొక్కజొన్న సంకర రకాలు, వాటి గుణగణాలు గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ రైతులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం కరీంనగర్ మక్కా-1 అనే హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు,లింగకర్షక బుట్టలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమ్యజ్యోత్స్న, రాశి సీడ్స్ ప్రతినిధులు వెంకటరమణరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థను నరక పాలక సంస్థగా మార్చారు

### కుక్కలు , కోతుల బెడదతో బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

### బిఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్





కరీంనగర్ టౌన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) నగరపాలక సంస్థను నరక పాలక సంస్థగా మార్చారని,కుక్కలు , కోతుల బెడదతో నగర ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారనిబిఆర్ఎస్ పార్టీ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.బుధవారం మంకమ్మతోట 37వ డివిజన్ మీకోసం, నగర బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నగరపాలక సంస్థను నరక పాలక సంస్థగా మార్చిందన్నారు.జనవరి మాసంలో పాలకవర్గ ముగిసిందని పాలకవర్గ%శీ% ముగిసిన తొమ్మిది మాసాల్లో కరీంనగర్ నగరాన్ని ప్రభుత్వం చీకటిమయం చేసిందని విమర్శించారు. కరీంనగర్ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలోనే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని నగర ప్రజలు , బిఆర్ఎస్ శ్రేణులతో కలిసిముట్టడించనున్నామని అన్నారు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడిచిన 20% పనులు కూడా పూర్తి చేయలేదనీ ప్రజా సమస్యలపై స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ తో పాటు బిఆర్ఎస్ శ్రేణుల మందరం కలిసి జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కమిషనర్ కు ప్రభుత్వానికి ఎన్నోసార్లు ఎన్నో వినతి పత్రాలు సమర్పించామని అయినా ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రోడ్లపై గుంతలు తవ్వి ఎక్కడికి అక్కడ వదిలిపెట్టారని తద్వారా ప్రజలు దుమ్ము ధూళితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సీఎం అస్యూరెన్స్ నిధుల పనులైన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కరీంనగర్ జిల్లాకు నలుగురు మంత్రులు ఉన్నారని.. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే ప్రధాన నగరపాలక సంస్థగా కరీంనగర్ ఉందని.. ఈ నగరాన్ని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇక్కడి ప్రజలు ఏమి పాపం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో పారిశుద్ధం పడకేసిందనివీధి దీపాలు వెలగడం లేవని.. ఎక్కడ చూసినా చిమ్మ చీకటి అలుముకుందనిరాత్రి వేళల్లో ప్రజలు వీధిలోకి రావాలంటేనే జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన రోడ్లు ధ్వంసం అయితే ఆ రోడ్లపై కనీసం తట్టెడు మట్టి పోసే స్థితిలో ప్రభుత్వం లేదని ఎద్దేవా చేశారు. నగరపాలక సంస్థలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ.. పనులు మాత్రం చేయడం లేదని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ లో ప్రజలు దరఖాస్తు చేసి నెలల తరబడి తిరుగుతున్న పట్టించుకున్న అధికారి లేదని... వారి అవినీతి బాగోతాన్ని ఆధారాలతో సహా బయట పెట్టడానికి తాము ఎప్పుడూ సిద్ధమన్నారు. అవినీతికి కేరాఫ్ గా నగరపాలక సంస్థ మారిందని విమర్శించారు. నగరంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ ప్రతిరోజు చేయడం లేదని స్వచ్ఛ ఆటోలు తిరగడం లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఐదారులక్షల జనాభా ఉన్న నగర ప్రజలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం .. కనీసం జిల్లా స్థాయి అధికారులు రివ్యూ కూడా చేయడం లేదని.. ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మూడు రోజుల్లో నగరపాలక సంస్థ ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ముట్టడికి పార్టీ శ్రేణులతో పాటు నగర ప్రజలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్ , బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ , బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్ ,బిఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు చేటి చంద్రశేఖర్ , 37వ డివిజన్ అధ్యక్షులు ఆరె రవి గౌడ్ , 14వ డివిజన్ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి , 29వ డివిజన్ అధ్యక్షులు జెల్లోజి శ్రీనివాస్ , గూడెల్లి రాజ్ కుమార్ , నారదాసు వసంతరావు ,బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్ , ఒద్దాల రాజు , సత్తినేని శ్రీనివాస్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనుముల ఉమాశంకర్ ,మేచినేని పవన్ రావు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఘనంగా సుబ్రహ్మణ్యషష్ఠి వేడుకలు

**-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**-భక్తుల స్వహస్తాలచే క్షీరభిషేకం**

జగిత్యాల టౌన్,నవంబర్26, ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలో కరీంనగర్ రోడ్ దరూర్ క్యాంప్ సమీపంలో కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో 2025 నవంబర్ 26 బుధవారం రోజున సుబ్రహ్మణ్య షష్టి వేడుకలను శ్రీ సుబ్రహ్మణ్య సేవ సమితి ట్రస్ట్ వారిచే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు ఈ షష్టి వేడుకలలో భాగంగా ఉదయం 6- 21నిముషం ల నుండి మధ్యాహ్నాం11-30నిమిషాల వరకు ఆలయంలోని మూల విగ్రహానికి భక్తుల స్వహస్తాలచే క్షీరాభిషేకం నిర్వహించారు.తదుపరి ఈ సుబ్రహ్మణ్య షష్టి విశిష్టతని ఆలయ అర్చకులు సురేష్ శర్మ వివరిస్తూ శ్రీసుబ్రమణ్యేశ్వర షష్టి అనేది దైవ కృపను ప్రసాదించే పవిత్ర పర్వదినం హిందూ ధర్మంలో అత్యంత పుణ్యమైన పర్వదినాల్లో శ్రీ సుబ్రమణ్యేశ్వర షష్టి ఒకటి. మార్గశిర మాసంలో శుద్ధ షష్టి తిథి వచ్చినప్పుడు,భక్తులు కార్తికేయ స్వామిని విశేషంగా ఆరాధిస్తూ ఈ పర్వాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్వామి వారిని ఆరు పేర్ల తో పిలుస్తుంటారు మురుగన్, కుమ్మ, సుబ్రమణ్యస్కంద, కుమారస్వామి కార్తికేయ అను పేర్లతో ప్రసిద్ధి చెందిన ఈ దైవం తన భక్తులకు అనుగ్రహం కురిపిస్తాడని శాస్త్రోక్త విశ్వాసం.కార్తికేయ స్వామి శివపార్వతుల కుమారుడు, ఆరు ముఖాలు, పన్నెండు భుజాలు, వెలిగే ఓజస్సుతో యోధ స్వరూపిగా ప్రఖ్యాతుడు. దేవతలను బాధించిన తరకాసురుని సంహారం కోసం అవతరించిన ఈ దేవుడు జ్ఞానం, ధైర్యం, శౌర్యానికి ప్రతీక. ఆయన భక్తుని చెడు శక్తుల నుండి రక్షించి సద్బల ప్రసాదిస్తాడు అని తెలిపారు.షష్టి రోజున సుబ్రహ్మణ్యేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కవడీలు, పాలు అభిషేకం, సర్పం సమర్పణ ప్రధానంగా నిర్వహిస్తారు. ఈ రోజున ఉపవాసం పాటించడం, శుద్ధంగా పూజలుచేయడం మహాకల్యాణప్రదం. కస్తూరం, పాలు, పెరుగు, తేనె, పంచామృతం చందనం వంటి ద్రవ్యాలతో చేసిన అభిషేకం ఎంతో పుణ్యఫలదాయకం అని చెప్పుకొచ్చారు పాలాభిషేకం సుబ్రమణ్యునికి ఎంతో ప్రీతికరమైనదిగా పౌరాణిక గ్రంథాలు చెప్తాయి. పాముల దోషం, కాళసర్ప దోషం, అష్టగ్రహ శాంతి, సంతానలాభం, విద్యాభివృద్ధి కోసం కార్తికేయ స్వామిని ఆరాధిస్తే మరింత ఫలితం లభిస్తుంది అని అన్నారు. ప్రత్యేకంగా పిల్లల ఆరోగ్యం, వారి బుద్ధికాభివృద్ధి, ధైర్యస్ఫూర్తి కోసం ఈ పర్వదినం అత్యంత శుభప్రదం. ఈ రోజు చదివే స్కంద షష్టి కవచం, సుబ్రమణ్య సహస్రనామం, శణ్ముఖ గాయత్రి భక్తునికి అపారమైన రక్షణను ప్రసాదిస్తాయని తెలిపారు ఇది చదవటంవల్ల స్వామి వారి అనుగ్రహం విశ్వాసం లభిస్తుంది అని అన్నారు.ఈ రోజున దేవాలయ ప్రదక్షిణలు, వేళ్ళపూజలు, దీపారాధనలు చేయడం వలన పవిత్రతను మరింత పెంచుతాయి. శ్రీ



సుబ్రమణ్యేశ్వరుని కృపా కటాక్షం పొందినవారికి ధైర్యం, విజయం, శత్రునాశనం, సకలాభీష్ట సిద్ది లభిస్తాయని స్కంద పురాణం వర్ణిస్తుంది. ధైర్యం కోల్పోయిన వారికి, జీవితంలో అడ్డంకులు ఎదుర్కొంటున్నవారికి ఈ దేవుని ఆరాధన మార్గదర్శకత్వం ప్రసాదిస్తుంది.శ్రీ సుబ్రమణ్యేశ్వర షష్టి మన జీవితంలో అంతర్గత శక్తిని మేల్కొల్పే పవిత్ర దివ్య పర్వం. భక్తితో, విశ్వాసంతో, శ్రద్ధతో మనసును సమర్పిస్తే శ్రీ కార్తికేయ స్వామి కరుణామయ దృష్టి ప్రసాదించి సకల శుభ ఫలితాలను కలిగిస్తాడు అని తెలిపారు అలాగే ఈరోజునసుబ్రమణ్యస్వామి అనుగ్రహంకలగాలి అంటే ఈ క్రింది శ్లోకం ను పాటిస్తూ ఉండాలి అన్నారుశక్తి హస్తం, విరూపాక్షం, శిఖివాహం, షడాననం, దారుణం, రిపురోగఘ్నం, కుక్కుట ధ్వజం ఈ శ్లోకం సుబ్రహ్మణ్య స్వామిని ధ్యానిస్తోంది. ఈ శ్లోకం ప్రకారం స్వామివారు శక్తిని చేతిలో పట్టుకున్నారని, విరూపాక్షం (శివుని ముఖం) కలిగి ఉన్నారని, నెమలి వాహనంగా కలిగినవారని, ఆరు ముఖాలు కలిగినవారని, భయంకరమైన శత్రువులను సంహరించే వారని, శత్రువుల రోగాలను పోగొట్టేవారని తెలుస్తుంది. శక్తిహస్తం: శక్తిని హస్తంలో (చేతిలో) ధరించినవారు. విరూపాక్షం: విరూపాక్షుడు (శివుని ముఖం) కలవారు. శిఖివాహం: శిఖి అంటే నెమలి. నెమలి వాహనంగా కలిగినవారు. షడాననం: ఆరు ముఖాలు కలవారు.దారుణంభయంకరమైనవారు (శత్రువులను సంహరించడంలో). రిపురోగఘ్నం: శత్రువుల రోగాలను నశింపజేసేవారు. కుక్కుటధ్వజం: కుక్కుటం (కోడి) ధ్వజంగా కలవారు. భావయేధ్యానించడం ఆరాధించమని తెలిపారు.

## మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా76 వ రాజ్యాంగ దినోత్సవం

జగిత్యాల అర్బన్, నవంబర్26, ప్రజాజ్యోతి జగిత్యాల అర్బన్ గ్రామం తిప్పన్నపేట గ్రామములో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనమైన కార్యక్రమంను నిర్వహించారు ముందుగా బి ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల విలువలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని అంతే కాకుండా రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక



సూత్రాలు,శాసనములు తయారు చేయుట న్యాయ వ్యవస్థ ఏర్పాటు మరియు రక్షణ వ్యవస్థను కూడా రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. ఈ యొక్క రాజ్యాంగాన్ని దేశ ప్రజలు అయినటువంటి మనము గౌరవించి.బీసీ ,ఎస్సీ,ఎస్టీ ,మైనార్టీ,కులాలు రాజ్యాంగ పరిరక్షణలోని భాగము అవ్వాలని పిలుపునిచ్చారు. యువత రాజ్యాంగ స్ఫూర్తిని స్వీకరించి ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేర్ల రమేష్, మరియు తిప్పన్నపేట మాల మహానాడు సంఘం నాయకులు పాల్గొన్నారు అలాగే వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగ విలువలపై అవగాహన ప్రసంగించారు ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాలుగొన్నారు

## విద్యుత్ షాక్ తో బాలిక మృతి

కొడిమ్యాల,నవంబర్ 26,(ప్రజాజ్యోతి): విద్యుదాఘాతంతో బాలిక మృతిచెందిన ఘటన కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన తిప్పర వేణి నాగరాజు,మమత దంపతుల కూతురు మధు శ్రీ (11) అనే చిన్నారి కొడిమ్యాల లో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో తోటి పిల్లలతో కలిసి మెట్ల వద్ద ఆడుకుంటున్న క్రమంలో ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు



తగలడంతో మధుశ్రీ అపస్మారక స్థితిలోకి వెళ్లింది.ఈ ప్రమాదం గమనించి చిన్నారిని స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 26 (ప్రజా జ్యోతి ) వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం వేములవాడ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా అందరూ కలిసి కట్టుగా పని చేయాలి పేర్కొన్నారు అభ్యర్థి ఎంపిక సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో ఉంటుందని తెలియచేసారురాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి వాతావరణం ఉందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారన్నారు దానికి నిదర్శనం మొన్నటి జుబ్లీహిల్స్ ఉప ఎన్నిక అన్నారు దేశంలో బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు ఎంపిక కాబడిన ఏకాభిప్రాయం వచ్చిన చోట నామినేషన్ వేయాలన్నారు అందరికీ గౌరవం దక్కుతుందన్నారు రాష్ట్రంలో 200 యూనిట్లు ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు,రుణ మాఫీ వంటి పథకాలు ప్రతి గడపకూ చేరవేస్తున్నారు ప్రజల మద్దతు పొంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలి అని అన్నారు మీకు అండగా నేను ఉంటానని చెప్పారు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు గత ఎన్నికల్లో ఇతర ప్రాంతాల్లో నుండి వచ్చి పోటీ చేసిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ స్థాయి నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భాజపా ఆధ్వర్యంలో కర పత్రాల పంపిణీ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 26 (ప్రజా జ్యోతి ) సిరిసిల్ల శాంతినగర్ ప్రాంతంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ ప్రజలకు పంపించిన కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని



ఘనంగా ప్రారంభించారు.ఈ కరపత్రాల ద్వారా కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన దొంగ హామీలు, అమల్లో పెట్టని సంక్షేమ వాగ్దానాలు, ప్రజలను తప్పుదారి పట్టించిన విధానాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామని పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించి, ప్రజల నుండి సంతకాలు సేకరించాలని బండి సంజయ్ సూచించారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం పెంచడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుంది. సిరిసిల్లలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడం రవి, శేఖర్, అభి రామారావు విజయ్ ప్రవీణ్, మహిళా మోర్చా నాయకురాలు కౌన్సిల్ లతా రేఖ పద్మ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ కరపత్రాల పంపిణీ %డ% సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలి:జిల్లా ఎస్పీ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 26 (ప్రజా జ్యోతి ) భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు.భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నా అనంతరం పోలీసు అధికారులు,సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాల లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని,రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభంగా



నిలవడమే కాక ప్రపంచ దేశాలకు మన దేశం ఆదర్శంగా నిలవడంలో భారత రాజ్యాంగం ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు రవి,మధుకర్ ఆర్.ఐ యాదగిరి,అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ,ఎస్.ఐ లు కిరణ్, జ్యోతి,సాయి కిరణ్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

– రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని – ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు

– నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు

– పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు.పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి–పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు.టి–పోల్ వెబ్ సైట్, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించి ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నారు.రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు,ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాలను జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమీషనర్ సూచించారు.ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ. (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు.ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి. కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి.అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే సందర్భంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూహాటీ– పోల్ లో రిజర్వేషన్, పోలింగ్ లోకేషన్, పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. 63 క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలలో మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల,ఓటరు జాబితా గ్రామంలోని మూడు ప్రాముఖ్య ప్రదేశాలలో అతికించడం, స్థానికంగా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు, ఇతర సభ్యుల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం మార్కింగ్ చేయాలని అన్నారు. ఎన్నికల వ్యయ వివరాల నమోదు కోసం రేట్ లిస్ట్ ఫైనల్ చేసి పోటీ చేసే అభ్యర్థులకు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని అన్నారు.జిల్లాలో ఉన్న ప్రింటర్ లకు నోటీసులు జారీ చేయాలని, అనుమతి లేకుండా ఎటువంటి రాజకీయ సంబంధ నోటీసులు ముద్రణ చేయవద్దని అన్నారు. ఎన్నికల సంబంధించి బిల్లులు వెంటనే సమర్పించాలని, కలెక్టరేట్ లో జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.రాజకీయ పార్టీల, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో సీజ్ చేసిన డబ్బులు ఆధారాలు పరిశీలించి విడుదల చేసేందుకు అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు.నామినేషన్ స్వీకరణ, పోలింగ్ వివరాలు, ఇతర ఎన్నికల సంబంధించిన వివరాలు ప్రతి మండలం నుంచి అప్ డేట్ చేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికలకు సంబంధించిన రిపోర్టింగ్ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం తప్పనిసరిగా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలు, బ్యాలెట్ బాక్సులు,ఇతర పోలింగ్ సామాగ్రి మండల స్థాయిలో అందుబాటులో పెట్టాలని అన్నారు.ఎన్నికల ప్రచారంలో ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ సిబ్బంది ,అధికారులు, పోలింగ్ సిబ్బంది, ఉద్యోగులు భాగస్వామ్యం కావద్దని సూచించారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,డీపీఓ ఆశాలత, డిఆర్డిఓ సన్యాసయ్య, ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్డీఓ నరసింహా రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 3 విడతల్లో పంచాయతీ

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీ సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల్లోని 192 గ్రామాలు, 1740 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 6 మండలాల్లోని 183 గ్రామాలు, 1686 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 7 మండలాల్లోని 191 గ్రామాలు, 1742 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న, రెండవ విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు, తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, మరుసటి రోజు అప్పీళ్లను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండవ విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 9 మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు.గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 166 ఎస్టి (మహిళలు 75, జనరల్ 91), 110 ఎస్సీ (మహిళలు 48, జనరల్ 62), 54 బీసి (మహిళలు 24, జనరల్ 30), 236 అన్ రిజర్వ్ క్యాటగిరి (మహిళలు 112, జనరల్ 124) లుగా రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు.ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 7 లక్షల 95 వేల 138 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటా రని,708 పోలింగ్ లొకేషన్ లలో 5168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్పంచ్ ఎన్నికలకు 9 లక్షల 51 వేలు, వార్డు సభ్యుల ఎన్నికలకు 9 లక్షల 51 వేల బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశామని,4894 జంబో, 852 మీడియం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 566 రిటర్నింగ్ అధికారులు, 3442 పోలింగ్ అధికారులు, 4217 ఇతర పోలింగ్ అధికారులు, 15 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,15 స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు, 76 జోనల్ అధికారులు, 25 టిఓటీ, 241 రూట్ అధికారులు నియమించామని, 20 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 191 రిసెప్షన్ కేంద్రాలను, 566 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1858 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేశామని, 648 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదు నమోదు చేయాలనుకునే వారు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి.అనుమతి తీసుకోవాలని అన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బెటాలియన్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం



**సత్తుపల్లి నవంబర్26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో బుధవారం15వ బెటాలియన్ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమాండెంట్ యన్. పెదబాబు భారత రాజ్యాంగ దినోత్సవం ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదితమైన రోజు అయిన నవంబర్ 26ను గుర్తుచేసుకుంటూ, రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, బాధ్యతలు, కర్తవ్యాలపై అవగాహన పెంపుతో దేశ భద్రత, శాంతి సమాధానాల పరిరక్షణలో పోలీసు విభాగం పాత్ర ఎంతో కీలకమైందని, ప్రతి సిబ్బంది రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు–కర్తవ్యాలను గౌరవిస్తూ సేవ చేయాలని అందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ అంజయ్య మాట్లాడుతూ మినిస్ట్రియల్ స్టాఫ్ ఆర్ ఐ లు, అర్ఎస్ఐలు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని తెలుసుకోవాలి

అడిషనల్ డిసిపి ఏఆర్ కుమార్ స్వామి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అడిషనల్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి అన్నారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు బుధవారం ఖమ్మం పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్,సాంబశివరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా సమాచార

# హక్కు చట్టాన్ని అమలు చేయాలి

– ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

– కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టం అప్పీల్స్ పరిశీలించిన ఆర్టిఐ కమీషనర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లో ఆర్టిఐ కమీషనర్, బుధవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై వచ్చిన అప్పీల్లను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో వివిధ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూలి గత 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో చాలా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు.ఆర్టిఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు.సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి జిల్లాలోని ప్రతి శాఖ తమకు వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి అధికారి తమ శాఖ పరిధిలో సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలతో కూడిన రిజిస్టర్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరావు మృతికి మట్టా నివాళి



**సత్తుపల్లి నవంబర్26 (ప్రజా జ్యోతి)** పట్టణానికి చెందిన, కాకర్లపల్లి రోడ్డులో గల చల్లగుళ్ళ నారాయణరావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,వినుకొండ కృష్ణ,కొప్పుల నరేందర్ రెడ్డి, యూనిస్, టోపీ శ్రీను, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## చాంబర్ ఆఫ్

# కామర్స్ నూతన పాలకవర్గం





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** బుధవారం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలకవర్గ సభ్యులు అధ్యక్షులుగా కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సోమ నరసింహారావు( జీ వై నరేష్ ),ఉపాధ్యక్షులుగా బత్తిని నరసింహారావు( బి ఎన్ ), సహాయ కార్యదర్శిగా బాదె రమేష్(రవి) , కోశాధ్యక్షులుగా తల్లాడ రమేష్,సెంట్రల్ ఈసీ సభ్యులుగా మాటేటి కిరణ్ కుమార్,రాయపూడి రవికుమార్,వంగవీటి హరీష్,సుఖాసి శేషగిరిరావు, పోట్ల రామనాథం పదవీ బాధ్యత స్వీకరించినారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, కొప్పు నరేష్ కుమార్,మాజీ ప్రధాన కార్య దర్శులు శ్రీ మెంతుల శ్రీశైలం, గుర్రం ఉమామహేశ్వర రావు, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి అన్ని శాఖల అధ్యక్ష,కార్యదర్శులు జనరల్ కార్యవర్గ సభ్యులు, సర్వ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దీక్ష

# ఎంతో పవిత్రమైనది: కొత్వాల



**పాల్వంచ(టౌన్),నవంబర్ 26(ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైందని,దీక్షను భక్తిపూర్వకంగా ఆచరిస్తే భగవత్ సాక్షాత్కారం లభిస్తుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆయన దంపతులు పూజలు నిర్వహించారు. 41 రోజుల దీక్ష పూర్తి చేసుకొని ఇరుముడి కట్టుతో శబరిమలై దర్శనానికి బయలుదేరుతున్న అయ్యప్ప భక్తులను కొత్వాల దంపతులు అభినందించి, వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"నిత్యం భగవత్ నామస్మరణ చేస్తే భగవంతుని సాక్షాత్కారం తప్పకుండా లభిస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాల్వ భాస్కరరావు స్వామి, కనగల రాంబాబు, మిరియాల కమలాకర్ స్వామి, మల్లెల నాగేందర్ స్వామి, వనమా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు



నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్వీట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లీహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యాదవ్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉ పఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గంను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని నవీన్ యాదవ్ చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికే నవీన్ యాదవ్ ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దల ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరలో కార్యరూపం

మొదటిపేజీ తరువాయి..

తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది. ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే



ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వే ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?

హైదరాబాద్,నవంబర్25(ప్రజాజ్యోతి): ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది.ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు.

## దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

మొదటిపేజీ తరువాయి..

అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జత్ లైన్, గుజరాత్‌లోని ద్వారక లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం.ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ (%=జుపీ%) పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

## నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

మొదటిపేజీ తరువాయి..

కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారులపైకి మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు



మొదటిపేజీ తరువాయి..

సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునే తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు అయింది. రుద్రంగి మండలంలోని రూపులా తండాలో సర్పంచ్ పదవికి జవహర్ లాల్ నాయక్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వెంటనే ఏకగ్రీవ నిర్ణయానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి మద్దతు తెలపడంతో పోటీ అవసరమే లేకుండా పోయింది. జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపికైన వెంటనే తండా అంతటా టపాసులు కాల్చి వేడుకలు జరుపుకున్నారు. గ్రామస్తులంతా కలిసి సంబరాలు చేసుకుంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. తన విజయంపై స్పందించిన సర్పంచ్ జవహర్ లాల్ నాయక్.. గ్రామ ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పంచాయతీ పరిధిలో అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తండా అభివృద్ధి, ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల, ప్రజల కోరికలను నెరవేర్చడం తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓ కుటుంబానికి జాక్‌పాట్ తగిలింది. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మతన్ గౌడ్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎస్టీ రిజర్వేషన్ ఖరారైంది. గ్రామంలో నా కుటుంబం ఒక్కటే ఉండటంతో ఆ కుటుంబానికి జాక్‌పాట్ తగిలింది. గ్రామంలో 494 మంది ఓటర్లు 8 వార్డులు ఉన్నాయి. గ్రామంలో ఎరుకలి భీమప్పకు అవకాశం దక్కడంతో వారి ఆనందానికి అవధులే లేవు.. ఎరుకల భీమప్ప, భార్య వెంకటమ్మ గ్రామంలో చీపుర్లు, బుట్టలు అల్లి జీవనం సాగిస్తున్నారు.. భీమప్పకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్ళు ఉన్నారు. ఎల్లప్ప, మహేష్, కోడళ్ళు సప్న, సుజాత.. వీరు నగరంలో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు.. సర్పంచ్ పదవితో పాటు ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళ రెండు వార్డుల స్థానాలు కూడా ఆ కుటుంబానికే దక్కబోతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు వారి కుటుంబ పరిస్థితులు మార్చబోతున్నాయని గ్రామంలో చర్చ నడుస్తోంది. ఈ ఆసక్తికరమైన విషయం జిల్లాలోనే చర్చనీయాంశంగా మారింది..

## జనాభా లెక్కలకు భిన్నంగా రిజర్వేషన్లు



మొదటిపేజీ తరువాయి..

కేటాయించారని పిటిషనర్ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గెజిట్ 43ను జారీ చేశారని వాదించారు. దీని ప్రకారం బీసీ రిజర్వేషన్లు 19 శాతం మాత్రమే ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు బీసీ రిజర్వేషన్లు 17 శాతం మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 46 విరుద్ధంగా ఈ రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. సంగారెడ్డి కలెక్టర్ జారీ చేసిన గెజిట్ ను రద్దు చేసి రిజర్వేషన్లు మళ్లీ కేటాయించాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వెల్దండ మండలం తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపైనా మరో పిటిషన్ దాఖలైంది. గ్రామంలో 8 వార్డులుండగా అన్నింటిని ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారని, బీసీ జనాభా ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పటికీ అధికారులు పరిగణలోకి తీసుకోలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు సర్పంచుల రిజర్వేషన్లు కేటాయించినట్లు స్పెషల్ జీపీ రాహుల్ రెడ్డి కోర్టుకు తెలిపారు. రోస్టర్ ప్రకారం రిజర్వేషన్లు మారుతూ వస్తాయని కోర్టుకు తెలిపారు. 2011 జనాభా గణనలో తప్పులున్నట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తున్నారని, దీనికి కేంద్రమే సమాధానం చెప్పాల్సి ఉందని రాహుల్ రెడ్డి వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్ని ప్రమాదం

హాంగ్‌కాంగ్,నవంబర్26(ప్రజాజ్యోతి): హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల హౌసింగ్ కాంప్లెక్స్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 13 మంది మృతి చెందారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే తొమ్మిది మంది మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం నుంచి బయటపడిన హౌసింగ్ కాంప్లెక్స్‌లోని వందలాది మందిని తాత్కాలిక ఆశ్రయాలకు తరలించారు. థాయ్‌పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఆ నివాస సముదాయంలో సుమారు 2,000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనను 4వ నెంబరు ప్రమాదంగా అధికారులు ప్రకటించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితి ప్రకటించినప్పుడు భారీస్థాయిలో ఫైరింజన్లు, సిబ్బందిని మోహరించవలసి ఉంటుంది.

## అవినీతి అనకొండ సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు.'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకొచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములను అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్టు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి వచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల



భూములిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి,అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపించారు. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, కొండలగడ్డలకు, ఇళ్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమిటంటే..రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు' అంటూ ధ్వజమెత్తారు.

## మొరాయించిన గూగుల్ మీట్..

మొదటిపేజీ తరువాయి..

చాలామందికి "502 ఎర్రర్" అనే సందేశం కనిపిస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ 'డౌన్‌డిటెక్టర్' నివేదిక ప్రకారం, సుమారు 65 శాతం మంది యూజర్లు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నారు. మరో 33 శాతం మంది సర్వర్ కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఈ సమస్య ప్రధానంగా భారతీయ వినియోగదారులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి కూడా కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంతరాయంపై గూగుల్ స్పందించింది. తమ సర్వీసుల్లో సమస్య తలెత్తినట్లు కంపెనీ స్టేటస్ డ్యాష్‌బోర్డులో నిర్ధారించింది. అయితే, సమస్యకు గల కారణాలు, పరిష్కారానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ సాంకేతిక లోపం కారణంగా ఆఫీస్ మీటింగ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, ఇతర వర్చువల్ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగింది. దీంతో చాలామంది ఇతర ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌ల వైపు చూడాల్సి వచ్చింది.

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

మొదటిపేజీ తరువాయి..

కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలను పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్జ్ , తమిళ్ ఎంవీ వంటి పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్లను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎనిజిలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967